
2వ పేజీలో...

## మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

### పోలీసుల అదుపులో సుజాతక్క

**కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 16 – ప్రభాతవార్త:**
మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ తగిలింది. మావోయిస్టు దివంగత కేంద్ర కమిటీ సభ్యుడు మల్లోజుల కోటేశ్వరరావు అలియాస్ కిషన్ జీ భార్య పోతుల కల్పన అలియాస్ సుజాతక్కను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. తెలంగాణలోని కొత్తగూడెంలో

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# ప్రభాత వార్త

గురువారం 17, అక్టోబర్ 2024 16 పేజీలు

తోగ్గూడెం మైనింగ్ మాఫియాకు చట్టాలు వర్తించవా.?
అండగా నిలుస్తోన్న అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు
అధికారులు ఎందుకు యాక్షన్ తీసుకోవడం లేదు.?
వాట్సాప్ గ్రూప్ ద్వారా ఉమ్మడి జిల్లాలో మైనింగ్ మాఫియా హల్‌చల్
అధికారులు వస్తే గ్రూపుల్లో ముందస్తు సమాచారం
మట్టి, ఇసుకను పట్టుకున్న అధికారులు కంకరను ఎందుకు వదిలేస్తున్నారు.?
నో జీఎస్టీ.. నో సేల్‌ట్యాక్స్..
అంతా జీరో దందా...
ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి
ఎన్‌హెచ్ పనుల కోసం రోజుకు 30 లారీల ద్వారా కంకర తరలింపు
పట్టించుకోని సేల్‌ట్యాక్స్, రెవెన్యూ, ఫారెస్టు అధికారులు



## రాత్రింబవళ్లు.. తోడేస్తున్నారు

2 లో..

**కేజీఎఫ్3ని తలపిస్తోన్న తోగ్గూడెం మైనింగ్ మాఫియా...!!**

**పాల్వంచ, అక్టోబర్ 16 – ప్రభాతవార్త:**
"చట్టం ఎవరికి చుట్టం కాదు... చట్టం ముందు అందరూ సమానులే... పేద, ధనిక అనే బేధం లేదు.. ఎవరికైనా చట్టం ఒకే తీరుగా వర్తిస్తుంది.. ఎవరైనా సరే చట్టం ముందు తలవంచక తప్పదు అన్న మాటలు నిజం కావు... అబద్ధం అంటూ నిరూపిస్తున్నారు తోగ్గూడెం మైనింగ్ మాఫియా.. ఎందుకంటే యధేచ్ఛగా తోడేస్తున్నా.. అనధికారికంగా అక్రమంగా కంకర తరలిపోతున్నా కానీ ఎలాంటి చట్టం వారిని అడ్డుకోవడం లేదు. అసలు పెట్టుబడి లేకపోయినా లాభాలు తెచ్చిపెట్టే వ్యాపారం ఏదైనా ఉందా అది మైనింగ్ మాఫియా అనే చెప్పక తప్పదు.. ఎందుకంటే అనుమతులు తీసుకుంది కొంచెం అయితే తవ్వుకునేది మాత్రం చాలా ఎక్కువే... అధికారులు సైతం అడ్డు చెప్పని బడా దందా ఈ మైనింగ్ మాఫియా.. ఇప్పుడు కోట్ల వర్షం కురిపిస్తోంది. మైనింగ్ మాఫియాకు పాల్పడుతున్న వారికి కాసుల వర్షం కురిపిస్తూ వారి ఖజానాను నింపుతోంది.. ఎన్నో ఏళ్లుగా ఈ మాఫియా సాగుతున్నా కానీ ఎవరూ అడ్డు అదుపు చెప్పేవారు లేకుండా పోయారు...

2వ పేజీలో...



## అదిగో.. అదిగదిగో.. భద్రగిరి!

తిరుమల తరహాలో భద్రాద్రి దేవస్థానానికి సైతం యూట్యూబ్ ఛానల్
భక్తుల కన్నులముందే రాముల వారి నిత్య కైంకర్యాలు
కసరత్తు చేస్తున్న కార్యనిర్వహణాధికారి రమాదేవి
ఆధ్యాత్మిక కార్యక్రమాలన్నీ ప్రసారం చేసేలా ప్రణాళికలు
రాముల స్థిర,చర ఆస్తులు సైతం ప్రచారం
ఇప్పటికే అందుబాటులో వచ్చిన పూజా కార్యక్రమాల టిక్కెట్ల వివరాలు
హర్షం వ్యక్తం చేస్తున్న రామభక్తులు

### రామభక్తులకు శుభవార్త ..!

**భద్రాచలం, ప్రభాతవార్త :**
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి భక్తులకు దేవస్థానం నుంచి చెవులు మారుమ్రోగేలా, తనువు పులకరించేలా తీపి కబురు వెలువడింది. ఇక నుంచి తిరుమల తిరుపతి దేవస్థానంకు

## మంత్రులకు సవాల్‌గా మారిన కుంభకోణం



కిలాడికి బేడిలు వేయించటంలో పోలీసులు వైఫల్యం
ఆర్ఆర్‌యాక్ట్ కింద రికవరి చేస్తాం జిల్లా కలెక్టర్

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:**
ఒక వైపు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు చెందిన జిల్లా మరో వైపు రెవెన్యూ దోపిడిని అరికట్టే మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జిల్లా, ఇంకో వైపు సకల పంటలను ఉత్పత్తి చేసే వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖిల్లా... యోదాని యోధులు జిల్లాలో అధికార పగ్గాలు

5వ పేజీలో...

## దూకుడు ప్రదర్శిస్తున్న.. ఎస్సై..



**పాల్వంచ, ప్రభాతవార్త:**
"అంతా నా ఇష్టం... నాకు అడ్డు చెప్పేదెవరు... నాకు నచ్చిందే చేస్తా... నన్ను ఎవరు ఆపలేరు.. నేను ఎవరికీ భయపడను.. ఎవడైనా సరే నాకు భయపడాల్సిందే అంటూ ఓ ఎస్సై నియంతలా ప్రవర్తిస్తున్నారు... తనకు నచ్చిన

తొందర పడటం.. తర్వాత క్షమాపణ చెప్పడం పరిపాటి
తనకు అనుకూలంగా లేకపోతే ఇబ్బందులకు గురిచేయడం మనోడి నైజం
ఫిర్యాదులో కూడా తనకు నచ్చినట్లుగానే రాయిస్తారు
అనవసర విషయాల్లో కూడా జోక్యం...
బహిరంగ క్షమాపణలు చెప్తూ అందరిలో చులకన
ఇలాంటి ఎస్సై మాకొద్దంటున్న పట్టణ ప్రజలు

2వ పేజీలో...

# మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

**(మొదటి పేజీ తరువాయి..)**

ఉండగా అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం ఆమె సౌత్ సబ్ జోనల్ బ్యూరో ఇంచార్జిగా పనిచేస్తున్నారు. కేంద్ర కమిటీ సభ్యురాలిగా పని చేస్తున్నారు. ఆమె కల్పన అలియాస్ సుజాతక్క, మైనబాయి, పద్మ, ఝాన్సీబాయిని పోలీసులు పక్కా సమాచారంతో అదుపులోకి తీసుకున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఆమె భర్త కిషన్‌జీ కేంద్ర కమిటీ సభ్యుడిగా పని చేస్తున్న సమయంలో 2011లో పశ్చిమ బెంగాల్ జార్‌గ్రామ్‌లోని బురిషోల్ జరిగిన ఎదురుకాల్పుల్లో ప్రాణాలు కోల్పోయారు. కిషన్‌జీ స్వస్థలం పెద్దపల్లి జిల్లా. ఆయన సోదరుడు సైతం మావోయిస్టు పార్టీలో కేంద్ర కమిటీలో కొనసాగుతున్నారు. ప్రస్తుతం ఆయన అజ్ఞాతంలో ఉన్నారు. కిషన్‌జీ భార్య సుజాతక్క సైతం పార్టీ కార్యకలాపాల్లో పాల్గొంటున్నారు. కిషన్‌జీ ఎన్‌కౌంటర్‌లో చనిపోయినప్పటి నుంచి ఆమె కోసం వెతుకుతున్నట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ఆమె వయస్సు 60 సంవత్సరాలు. అయితే ఛత్తీస్‌గడ్ సౌత్ బస్తర్ ప్రాంతంలోని అటవీ ప్రాంతంలో ఉంటున్నారని, పార్టీ నిర్మాణ బాధ్యతలు చూసుకునే ఆమె ఎందుకు బయటకు వచ్చారనే విషయం తెలియరాలేదు. అయితే వైద్య పరీక్షల కోసం మహబూబ్‌నగర్‌కు వచ్చారా.? షెల్టర్ జోన్‌లో ఉంటున్నారా.? అన్న సమాచారం తెలియాల్సి ఉంది. ఆమెను ఎప్పుడు. ఎక్కడ.? అరెస్టు చేశారన్న వివరాలు సైతం వెల్లడి కావాల్సి ఉంది. సుజాతక్క, క్రాంతికారీ జనతన్ సర్కార్ వ్యవహారాల్లోనూ కీలక బాధ్యతలు చూస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఆమెను అరెస్టుపై పోలీసు వర్గాలు అధికారిక ప్రకటన చేయలేదు.

# రాత్రింబవళ్లు తోడేస్తున్నారు

**(మొదటి పేజీ తరువాయి..)**

**– కేజీఎఫ్3ని తలపిస్తోన్న తోగ్గూడెం మైనింగ్ మాఫియా...!!**

ఏంటీ.. సినిమా పేరును చెప్తున్నారని అనుకుంటున్నారా.. అదేనండి కేజీఎఫ్ సినిమాలో జరిగినట్లే అచ్చం తోగ్గూడెం మైనింగ్‌లో కూడా జరుగుతోంది. కేజీఎఫ్ 3 సినిమాలో అంతా మైనింగ్ తన గ్రిప్‌లో పెట్టుకోవడంతో పాటు తాను శాసించినదే జరగాలనే సందేశాన్ని తెలియజేస్తారని తెలుస్తోంది. అలాగే తోగ్గూడెం క్వారీలను కూడా తమ గ్రిప్‌లో పెట్టుకొని తాము చెప్పినట్లు అంతా నడుస్తున్నట్లు అవగతమవుతోంది. అధికారుల అండదండలతోనే తోగ్గూడెం మైనింగ్ మాఫియా పుష్కలంగా జరుగుతోందని, అక్రమార్కులు ఈ క్వారీలను నిర్వహిస్తూ హద్దులు దాటి మరీ తవ్వకుంటున్నట్లు తెలుస్తోంది. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా ఎన్నో ఏళ్లుగా ఇక్కడ క్వారీలు నిర్వహిస్తూ నిబంధనలను తుంగలో తొక్కుతూ యధేచ్ఛగా తవ్వకాలు చేస్తున్నారు. అదికారులు వచ్చినప్పుడు మాత్రం వారు సూచించిన హద్దుల్లోనే ఇక్కడ మైనింగ్ జరుగుతున్నట్లు చూపిస్తున్నారు. ఆ తర్వాత మాత్రం షరా మామూలే అవుతోంది. రాత్రింబవళ్లు అనే తేడా లేకుండా యధేచ్ఛగా తవ్వకాలు చేస్తున్నారు. అక్రమంగా అటవీ భూముల్లో తవ్వకాలు చేస్తున్నా కానీ అదికారులు మాత్రం నోరు మెదపడం లేదు. ఈ క్వారీల నుంచి అధికారులకు, బడా నాయకులకు అదే స్థాయిలో ముడుపులు అందడంతో వారు కూడా పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయినా సామాన్యులకు సైతం ఆ క్వారీల్లో అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని తెలిసినప్పుడు అధికారులకు తెలియకుండా ఉంటుందా.. తెలిసినా కానీ తమకెందుకులే తమకు వచ్చే మామూళ్లు ఖచ్చితంగా వస్తాయి కదా ఇంకా ఎందుకు హడావుడి చేయడం, క్వారీలు నడిచినన్ని రోజులు తమకు పుష్కలంగా ఆదాయం వస్తుంది కదా అని భావిస్తున్నారో ఏమో కానీ క్వారీలపై సరైన యాక్షన్ మాత్రం తీసుకోవడం లేదని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.

**– తోగ్గూడెం మైనింగ్ మాఫియాకు చట్టాలు వర్తించవా.?**

మండలంలోని తోగ్గూడెంలోని మైనింగ్ మాఫియాకు చట్టాలు వర్తించవా అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఏ ప్రభుత్వ అధికారి అయినా తోగ్గూడెం మైనింగ్ మాఫియా జోలికి ఎందుకు పోవడం లేదని, పూర్తి విచారణ ఎందుకు చేయడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. మట్టి, ఇసుకను పట్టుకుంటున్న అధికారులు కోట్ల విలువ చేసే కంకర అక్రమంగా తరలి వెళ్తుంటే అటువైపు తలెత్తి చూడటానికి సాహసించడం లేదని, ఇందుకు కారణాలు ఏంటని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు., గతంలో తోగ్గూడెం మైనింగ్ మాఫియాతో అంటగాగిన అధికారులను కాపాడటం కోసమే ప్రస్తుత అధికారులు విచారణ చేయట్లేదని పలువురు ఆరోపిస్తున్నారు. గతంలో రూ.74 కోట్ల జరిమానా విధించిన మైనింగ్ శాఖ అధికారులు, ఇప్పుడు ఎందుకు యాక్షన్ తీసుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు. తోగ్గూడెంలో పరిధికి మించి తవ్వకాలు చేస్తున్నారని గుర్తించిన అధికారులు ఇంత పెద్ద మొత్తంలో జరిమానా విధించినా కానీ అక్రమార్కులు మాత్రం షరా మామూలే అన్నట్లు మరలా తమకు నచ్చిన దిక్కు తవ్వుకుంటున్నారు. తమకు మంచి లాభాలు తెచ్చేరాయి ఎటువైపు ఉందో ఆ దిశగా తవ్వుకుంటూ వెళ్తున్నారు. అసలు అది ప్రభుత్వ భూమా, లేదా అటవీ భూమా అనేది వారికి అవసరం లేదు. తవ్వుకున్న వారికి తవ్వుకున్నంతగా అన్నట్లు పోటాపోటీగా తవ్వుకుంటున్నారు. ఫారెస్టు భూముల్లో యధేచ్ఛగా తవ్వుకుంటున్నా కానీ ఫారెస్టు, మైనింగ్ అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్న తీరు ప్రజలను పలు అనుమానాలను కలిగిస్తోంది. తోగ్గూడెం మైనింగ్ మాఫియాకు అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు తలొగ్గి తమవంతు సహకారం అందిస్తున్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన అధికారులు పట్టించుకోకుండా మైనింగ్ మాఫియాకు సహాయ సహకారాలు అందించడం ద్వారానే ప్రభుత్వ ఖజానా కు భారీగా గండి పడుతోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లారీ అసోసియేషన్‌లో ఓ మాఫియా గ్రూప్ ప్రతినిధులు వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేసుకొని ఎవరైనా అధికారులు వస్తే మాత్రం గ్రూప్ ద్వారా ముందస్తు సమాచారం ఇచ్చుకుంటున్నట్లు తెలుస్తోంది.

**– అనధికారికంగా ఆంధ్రాకు తరలింపు...**

తోగ్గూడెం క్వారీల నుంచి రోజుకు 30 లారీల ద్వారా కంకర తరలి పోతోంది. లారీకి 50 నుంచి 60 టన్నుల లోడు వెళ్తోంది. నిబంధనల ప్రకారం 30 టన్నులు తరలించాల్సి ఉండగా వీళ్లు మాత్రం డబుల్ లోడ్ వేస్తున్నారు. తెలంగాణ నుంచి ఆంధ్రాకు ఎలాంటి పర్మీషన్ లేకుండానే కంకర తరలిస్తున్నారు. అయితే ఖచ్చితంగా ఇంటర్ స్టేట్ ట్యాక్స్ కట్టాలి కానీ ఈ మైనింగ్ మాఫియా ఎలాంటి ట్యాక్స్ కట్టకుండానే రాష్ట్రాన్ని దాటించేస్తున్నారు. దర్జాగా ఆర్టీవో చెక్ పోస్టు నుంచి భద్రాచలం ఆర్‌టీవో కార్యాలయం మీదుగా నెల్లిపాక – చింతూరు (జాతీయ రహదారి), చింతూరు – మల్కాజ్‌గిరి (ఒరిస్సా) నేషనల్ హైవే పనుల కోసం రోజుకు 30 లారీల ద్వారా కంకర తరలిస్తున్నారు. అదే విధంగా .బూర్గంపాడు – కుక్కునూరు రోడ్డు (స్టేట్ హైవే) పనులకు కూడా తోగ్గూడెం కంకరనే తరలించారు. అంతా జీరో అనుమతి. ఏ లోడుకు అనుమతి లేదు. దర్జాగా ఆంధ్రాకు తోలుతున్నారు. దీని వల్ల ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతోంది. క్వారీకి జీఎస్టీ ఉంటుంది. ఇది అధికారికంగా ఒక్క బిల్లు కూడా ఉండదు. వంద ట్రిప్పులు తోలితే కేవలం రెండు ట్రిప్పులకు మాత్రమే బిల్లులు ఇస్తున్నారు. దీని వల్ల రాయల్టీ, జీఎస్టీలు ప్రభుత్వానికి పోవాల్సినవి పోవడం లేదు. సేల్ ట్యాక్స్, జీఎస్టీ, రెవెన్యూ, ఫారెస్టు అధికారులు ఎవరైనా ఆపవచ్చు. కానీ ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇంత అక్రమంగా నడుస్తున్న కూడా విద్యుత్ కావాలి.. ఎందుకు విద్యుత్ సరఫరా అందిస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇటీవల మైనింగ్ ఏడీ విద్యుత్ శాఖకు పవర్ కట్ చేయాలని లెటర్ రాసినట్లు తెలుస్తోంది. అయినా కానీ విద్యుత్‌శాఖ ఎందుకు సరఫరాను నిలిపివేయడం లేదు. కోట్లు విలువ చేసే సంపద రాష్ట్రం దాటి పోతోంది. అయినా అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదు. ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతున్నా కానీ ముడుపులకు ఆశపడే అధికారులు చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా మైనింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై మైనింగ్ ఏడీని వివరణ కోరగా... తోగ్గూడెం క్వారీలను పరిశీలించి అనధికారికంగా ఏమైనా తవ్వకలు జరిగితే చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# దూకుడు ప్రదర్శిస్తున్న ఎస్సై...

వారికి న్యాయం చేస్తూ తనకు ముడుపులు ఇచ్చిన వారి పక్షాన మాట్లాడుతూ... తన పబ్బం గడుపుకుంటున్నారని ప్రజలు అనుకుంటున్నారు. తన పరిధిలో ఎక్కడా ఎలాంటి ప్రమాదం జరిగినా వెంటనే అక్కడికి వెళ్లి అసలు ప్రమాదం జరిగిన తీరు, తప్పు ఎవరిది అని చూడకుండా అందులో డబ్బులు ఎక్కువ ఎవరి దగ్గరున్నాయి, అతని పలుకుబడి ఏంటని తెలుసుకొని వారు తప్పు చేసినా కానీ వారి సైడ్ ఉండి అసలైన బాధితుడికి మాత్రం అన్యాయం చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఎవరైనా ఇదేమిటని ప్రశ్నిస్తే.. నువ్ ఎవడ్రా.. నీకేం అవసరం... అంటూ దుర్భాషలాడటంతో పాటు చేయి చేసుకున్న సంఘటనలు కూడా లేకపోలేదు. వరుస సంఘటనలను పరిశీలిస్తే అకారణంగా దూకుడు ప్రదర్శించడం, ఎవరైనా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని చెప్తే మాత్రం వెంటనే క్షమాపణలు చెప్పడం ఇది సదరు పట్టణ ఎస్సైకి పరిపాటిగా మారింది. ఎవరైనా న్యాయం కోసం వెళ్తే మాత్రం వారి పట్ల చులకనగా మాట్లాడటం, దుర్భాషలాడటం, అవసరమైతే చేయి చేసుకోవడం కూడా శరామామూలే అవుతోంది. దీంతో సామాన్య ప్రజలు పోలీస్ స్టేషన్‌కు రావాలంటేనే జంకుతున్నారు. ఏదైనా న్యాయం కోసం వెళ్తే తమ పరిస్థితిని చూసి ఆదరించి తమకు జరిగిన అన్యాయాన్ని తెలుసుకోకుండానే ముందే తనకు నచ్చినట్లుగా ఫిర్యాదులో రాకపోతే మరి రెచ్చిపోయి దుర్భాషలాడటంతో పాటు అవహేళన చేయడం మనోడి పద్ధతి అంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు.

**– కిందిస్థాయి అధికారుల తీరుతో పోలీస్‌శాఖకు చెడ్డపేరు...**

జిల్లా పోలీస్ బాస్ మంచోడు... అతను చేసే పనులు చాలా బాగున్నాయి.. సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ శాంతిభద్రతల పరిరక్షణ కోసం నిరంతరం పాటుపడుతుంటే కిందిస్థాయి అధికారులు చేసే చేష్టలు, వారి ప్రవర్తనతో పోలీస్‌శాఖకు చెడ్డపేరు వస్తోందని పలువురు ఆరోపిస్తున్నారు. కిందిస్థాయి సిబ్బంది వల్ల పోలీసులంటే చులకన భావం ఏర్పడుతోంది. ఈ మధ్యపాల్వంచలో జరిగిన సంఘటనలతో జనం పోలీసుల తీరును ఎండగడుతున్నారు., జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు, గంజాయి రవాణాను అరికట్టేందుకు జిల్లా ఎస్పీ నిరంతరం పాటుపడుతుంటే ఇలాంటి కిందిస్థాయి ఎస్సైలు, సిబ్బంది ప్రవర్తన వల్ల పోలీస్‌శాఖకు కళంకం ఏర్పడుతోందని పలువురు చర్చించుకుంటున్నారు. తాము ఇప్పటి వరకు ఇలాంటి ఎస్సైని చూడలేదని, అసలు అకారణంగా కూడా అందరిపై చేయి చేసుకోవడం, దూకుడు ప్రదర్శించడం, అనవసరంగా దుర్భాషలాడటం అతనికే చెల్లుతోందని, ఇలాంటి ఎస్సై వల్ల తామంతా ఇబ్బందులు పడుతున్నామని పట్టణ ప్రజలు ముక్తకంఠంతో చెప్తున్నారు.

**– పొగడ్తలంటే మనోడికి ఇష్టం..**

పోలీస్‌శాఖలో ఓ ఎస్సైకి పొగడ్తలంటే చాలా ఇష్టం అని పలువురు చెప్పుకుంటున్నారు. ఎవరైనా సరే తనను పొడిగితే పొంగిపోతాడు, అలా కాదని ఎవరైనా న్యాయం కోసం మాట్లాడినా, రూల్స్ ప్రకారం లా పాయింట్లతో మాట్లాడితే మాత్రం వారిపై చేయి చేసుకుంటాడు. వారిని దుర్భాషలాడుతూ బెదిరింపులకు గురి చేయడం మనోడికి వెన్నతో పెట్టిన విద్య. ఇటీవల తన పోలీస్ స్టేషన్‌లో తన బర్త్‌డే సందర్భంగా అందరూ తనకు విషెస్ చెప్పాలని బెదిరించి మరీ బర్త్‌డే చేయించుకోవడం, సన్మానాలు, తనకు నచ్చినట్లుగా పాటలు పాడించుకోవడం చేస్తున్నాడు. ఎవరైనా తనకు నచ్చని విధంగా ఉంటే మాత్రం అస్సలు ఊరుకోడు. అయ్యా... సార్.. సార్... మీరే అలా... మీరే ఇలా... మీరు తోపు... మీరు హీరో... యంగ్ డైమనిక్ అంటూ పొడిగితే మాత్రం మురిసిపోయి వారి పక్షాన ఉంటున్నాడు. అదే విధంగా తనకు కాసులు ఇచ్చే వారికి న్యాయం చేస్తూ సామాన్యులు, నిరుపేదలకు అన్యాయం చేస్తున్నారని అందరూ ఆరోపిస్తున్నారు.

**– దూకుడు ప్రదర్శిస్తున్న పట్టణ ఎస్సై...**

ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న అధికారి దూకుడు ప్రదర్శిస్తున్నారు. తాను ఎస్సైని ఎక్కడికైనా వెళ్లవచ్చు, ఏమైనా చేయవచ్చు అనుకుంటున్నారో ఏమో కానీ తనకు నచ్చినట్లుగా చేస్తూ అందరితో ఛీఛీ అనిపించుకుంటున్నారు. ఇటీవల జరిగిన వరుస సంఘటనలను బట్టి ఆయన ఎంత దూకుడుగా ప్రవర్తిస్తున్నాడో ప్రజలు చెప్పేస్తున్నారు. పండుగ పూట రాత్రి సమయంలో పెట్రోలింగ్ చేస్తూ తన ఇంటి ముందు నిలుచొని ఉన్న వ్యక్తిని ఈ టైంలో బయట నీకేం పని అంటూ చేయి చేసుకోవడం సీసీ కెమేరాలో రికార్డు అయింది. ఇది చూసిన వారంతా ఎస్సై దూకుడును చూసి ముక్కున వేలేసుకుంటున్నారు. అదే విధంగా గంజాయి ఓ ఇంట్లో ఉందని అనుమానంతో ఆ ఇంట్లో మగవారు లేని సమయంలో ఇంట్లోకి వెళ్లి సోదాలు చేశాడు. ఆడవాళ్లు అసలు తమకు ఎలాంటి సంబంధం లేదని చెప్పినా కానీ గందరగోళం చేయడంతో వారు తిరగబడ్డారు. ఎస్పీకి ఫిర్యాదు చేస్తామని చెప్పడంతో అతను భయపడి క్షమాపణ చెప్పినట్లు తెలుస్తోంది. ఓ కారు డ్రైవర్‌పై సదరు ఎస్సై చేయి చేసుకొని కొట్టడంతో తాను మనోవేదనకు గురై గతంలో గోదావరిలో దూకి కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకున్నట్లు తాను కూడా ఆత్మహత్య చేసుకుంటానని చెప్పడంతో ఓ నాయకుడు వచ్చి సర్ది చెప్పినట్లు తెలుస్తోంది. ఈ విషయం తెలుసుకున్న సదరు ఎస్సై భయపడి సదరు కారు డ్రైవర్‌కు క్షమాపణ చెప్పినట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు.

**– ఇటీవల పోలీస్ స్టేషన్‌లో ఘర్షణ... అందరికీ ముందు క్షమాపణ**

ఇటీవల ఓ కేసు విషయంలో వచ్చిన తెలంగాణ ఉద్యమకారుల సంఘం నాయకుడిపై ఎస్సై చేయి చేసుకున్నాడు. దీంతో వారి మధ్య ఘర్షణ చోటు చేసుకోగా సీపీఐ నాయకుడు చేరుకొని సయోధ్య కుదిర్చారు. ఈ నెల 8వ తేదీన బీసీఎం రోడ్‌లో ఓ పెట్రోల్ బంక్ సమీపంలో ఓ కారు, మోటార్ సైకిల్ ఢీ కొన్న ఘటనలో మోటార్ సైకిల్‌పై వెళ్తున్న కేటీపీఎస్ ఆర్టిజన్ కార్మికుడు తీవ్రంగా గాయపడ్డాడు., ప్రస్తుతం హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్నాడు. కాగా ఈ కేసు విషయమై మాట్లాడేందుకు తెలంగాణ ఉద్యమకారుల సంఘం నాయకుడు ఎస్‌డీ రషీద్ ఆదివారం పోలీసు స్టేషన్‌కు వచ్చాడు. ఎస్సైతో మాట్లాడుతూ మాటామాటా పెరిగింది. ఈ క్రమంలో ఎస్సై సదరు రషీద్‌పై చేయిచేసుకున్నాడు. దీంతో రషీద్ అక్కడే బైఠాయించాడు. సీపీఐ జిల్లా కార్యదర్శితో పాటు, పలువురు తెలంగాణ ఉద్యమకారులకు విసయం తెలిసింది. దీంతో వారు హుటాహుటిన పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. కాగా ఎస్సై మాట్లాడుతూ.. మాజీ రౌడీషీటర్‌గా ఉండటంతో పాటు పలు కేసులు ఉన్న రషీద్ తనను ఎదిరించి మాట్లాడంతో చేయి చేసుకోవాల్సి వచ్చిందని చెప్పాడు. అలా కొట్టే సంస్కృతి సరికాదని నచ్చజెప్పడంతో ఎస్సై క్షమాపణ కోరగా వివాదం సద్దుమణిగినట్లు విశ్వసనీయ సమాచారం. అనంతరం వారు వెనుదిరిగారు. వరుసగా సదరు ఎస్సై చేస్తున్న పనులను చూసిన వారంతా ముక్కున వేలేసుకుంటున్నారు. తొందరపడి గొడవకు దిగడం, తీరా అందరికీ క్షమాపణలు చెప్పడం ఎస్సైకి పరిపాటిగా మారిందని, ఇలాంటి చర్యలను మానుకోవాలని పలువురు చెప్పకనే చెప్తున్నారు.

ఈ విషయమై పాల్వంచ డీఎస్పీని వివరణ కోరగా... తాను హైదరాబాద్‌లో ఉన్నానని, ప్రస్తుతం అందుబాటులో లేనని చెప్పారు.

# అదిగో ... అదిగదిగో..భద్రగిరి ..!

ప్రత్యేకంగా యూట్యూబ్ ఛానల్ ఉన్నట్లే ఇక భద్రాద్రి దేవస్థానానికి కూడా ఒక ప్రత్యేక యూట్యూబ్ ఛానెల్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ ఛానల్ ద్వారా నిత్యం శ్రీస్వామి వారికి జరిగే సేవలు, నిత్య కళ్యాణం తదితర ఆధ్యాత్మిక పూజా కార్యక్రమాలను ప్రసారం చేయనున్నారు. ఇందుకు సంబంధించి దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి కసరత్తులు చేస్తున్నారు. వివరాలలోకి వెళితే ...

"భద్రాద్రి దివ్యక్షేత్రం" పేరిట యూట్యూబ్ ఛానల్‌ను ఏర్పాటు చేయనున్నట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి తెలియజేశారు. ఇందులో భద్రాచలం ఆలయం ఉత్సవ విశేషాలను, పూజలు సహా పూర్తి సమాచారాన్ని అప్‌లోడ్ చేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు. దీంతో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న రామభక్తులకు ఇక్కడి రోజువారీ క్రతువుల గురించి వివరించే వెసులుబాటు లభించనుంది. ఇప్పటికే ఈ ఛానల్ ట్రయల్ రన్ పూర్తయినట్లు సమాచారం. భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయానికి రెండు తెలుగు రాష్ట్రాలలో దాదాపు 1300ల ఎకరాల భూమి ఉంది. దీంతో పాటు సుమారు 68 కిలోల బంగారం, 980 కిలోల వెండి ఆభరణాలు ఉన్నాయి. వీటికి సంబంధించిన పూర్తి వివరాలతో 20 నిమిషాల నిడివి ఉన్న వీడియోను సైతం రూపొందించినట్లు తెలిసింది. దీన్ని త్వరలో భద్రాద్రి దివ్యక్షేత్రం యూ ట్యూబ్ ఛానల్‌లో అప్‌లోడ్ చేయనున్నారట. వీటితో పాటు ఆలయంలో నిర్వహించిన పలు ఉత్సవాల వీడియోలను సైతం ఇందులో పొందుపర్చనున్నారు. టీటీడీకు కూడా తిరుమల శ్రీవారం పేరుతో టీవీ ఛానెల్, యూట్యూబ్ ఛానెల్‌ను నిర్వహిస్తోంది. ఇప్పుడు అదే తరహాలో భద్రాచలం ఆలయం కూడా యూట్యూబ్ ఛానెల్‌ను ప్రారంభిస్తోంది. కాగా గతేడాది భద్రాచలం దేవస్థానంలో తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో ఆన్‌లైన్‌సేవలు అందుబాటులోకి వచ్చిన విషయం విధితమే. అధికారిక వెబ్‌సైట్‌లో నిత్య కళ్యాణం, అభిషేకం, అర్చన, దర్శనం, సుప్రభాతం, పవళింపు, తులాభారం, వేదాశీర్వచనం, పట్టాభిషేకం, రథసేవలు వంటి టికెట్లను బుక్ చేసుకునే సదుపాయాన్ని ఆ వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. అదేవిధంగా ఇప్పటికే భక్తుల చెంతకు భద్రగిరీషుడిని శ్రీరామరథంతో తీసుకెళ్ళి కళ్యాణాలు సైతం నిర్వహిస్తున్నారు. ఈ తరుణంలో ఈ నెల 17న అశ్వారావుపేట మండలం వినాయకపురంలో శబరి స్మృతి యాత్రను సైతం నిర్వహించనున్నట్లు ఈవో రమాదేవి తెలియజేశారు.

భక్తులకు భద్రాద్రి రామయ్యపై ఉన్న మక్కువను గుర్తించి భక్తులకు సకల సౌకర్యాలు కల్పించేందుకు నిత్యం సమాలోచనలు చేస్తూ, వివిధ ప్రణాళికలను రూపొందిస్తూ ఆచరణలోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్న ఈవో రమాదేవి కృషి పట్ల రామభక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా నిత్యం వీఐపీ, వీవీఐపీల రాకతో కళకళలాడే భద్రగిరి అభివృద్ధికి ప్రభుత్వాలు అంతగా పట్టించుకోవడం లేదని, గోదావరి తీరంలోని ఈ పుణ్యక్షేత్రాన్ని టూరిజం హబ్‌గా కూడా అభివృద్ధి చేయాలని, భద్రాద్రి అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించాలని ఇటు భద్రాచలం వాసులు, భక్తులకు కోరుతున్నారు.

# కన్నకొడుకును కడతేర్చిన కసాయి తండ్రి

- నిద్రిస్తున్న కుమారుడిని దారుణ హత్య
- సంఘటనా స్థలంలో పోలీసుల విచారణ

క్రైమ్ ఖమ్మం (ప్రభాతవార్త) :

గత కొంతకాలంగా తాగుడికి బానిసయ్యాడు ఇంట్లో తల్లిదండ్రులు ఎంత నచ్చచెప్పినా వినడం లేదు ఐదేళ్ల క్రితం ఓ యువతితో వివాహం జరిగింది తరచు గొడవలు పడుతున్న నేపథ్యంతో ఆమె విడాకులు తీసుకొని వేరుగా నివసిస్తుంది ఈ క్రమంలో అతను మద్యానికి బానిసై ఇంట్లో పెడుతున్న ఇబ్బందులు భరించలేక విసుగు చెందిన తండ్రి కాలయముడయ్యాడు పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం నగరంలోని ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ పరిధిలోని 60వ డివిజన్‌లోని రామన్నపేట కాలనీకి చెందిన కొంపెల్లి





గణేష్(30) అనే యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు అర్ధరాత్రి సమయంలో ఇంట్లో నిద్రిస్తున్న కుమారుడిని కన్నతండ్రి కొంపెల్లి వెంకటేశ్వర్లు గొడ్డలితో కసాయిగా మారి కన్న కొడుకును హత్య చేశాడు. వెంకటేశ్వర్లుకు ఇరువురు కుమారులు ఒకరైన గణేష్ కారు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఇంట్లో పడుతున్న ఇబ్బందులు తరచు ఘర్షణలు నేపథ్యంలో గత్యంతరం లేని పరిస్థితుల్లో తండ్రే ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. మంగళవారం అర్ధరాత్రి జరిగిన ఈ ఘటన నుంచి తేరుకున్న కాలనీ వాసులు ఆ ప్రాంతంలో గుంపుగుంపులుగా చేరి హత్యకు గల కారణాలు పోలీసులకు సమాచారం అందించారు. గణేష్‌ను పదునైన ఆయుధంతో తలపై కొట్టి చంపినాడని మృతుని సోదరుడు కొంపెల్లి నాగేంద్రబాబు బుధవారం లిఖిత పూర్వకంగా పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు యఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# యూనిక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఆఫీస్ ప్రారంభం

కామేపల్లి, అక్టోబర్ 16, ప్రభాతవార్త

ఖమ్మం ఆర్డీఓ ఆఫీస్ రోడ్డు నుండి కొత్త మున్సిపాలిటీ రోడ్డు వద్ద యూనిక్ ఫైనాన్స్ సర్వీసెస్ యూజ్డ్ కార్స్ అండ్ కమర్షియల్ వెహికల్స్ ఆల్ టైప్స్ ఆఫ్ లోన్స్ ఆఫీస్‌ను బుధవారం నూతనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ హాజరైకార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన వాహనాలకు, ఇతర వాహనాలకు ఫైనాన్స్ సౌకర్యం, ఇతర ఫైనాన్స్ ఆఫీస్‌ల కంటే ధీటుగా, పోటీ తట్టుకోవాలంటే ఆకర్షించే పథకాలను పెట్టడం మంచిదని, తక్కువ వడ్డీతో తక్కువ లాభాలతో వాహనదారులకు



ఫైనాన్స్ సౌకర్యం కల్పించాలని సూచించారు. కార్యాలయ నిర్వాహకులు మాట్లాడుతూ అన్ని రకాల వాహనాలకు తక్కువ వడ్డీకే ఫైనాన్స్ సౌకర్యం కల్పించబడుతుందని, తాకట్టులో ఉన్న వాటిని విడిపించి ఫైనాన్స్ సౌకర్యం కల్పించగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో



జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎస్‌కె. పతే మహమ్మద్, అంబడిపూడి సత్యం, రాయల ఉపేందర్, సింగం వెంకన్న, పుచ్చకాయల వంశీ, తుపాకుల రమేష్, మారిశెట్టి కృష్ణవంశీ, సింగం యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుడికి అండగా దుమ్ముగూడెం యువత



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలోని లక్ష్మీనగరం - దుమ్ముగూడెం, ములకపాడు గ్రామాల్లో కొన్ని రోజులుగా ఒక వృద్ధుడు సంచరిస్తూ దిక్కు తోచని పరిస్థితిలో ఉండటాన్ని దుమ్ముగూడెం యువకులు గమనించారు. వృద్ధుడి యొక్క వివరాలను అడిగి తెలుసుకోగా తన కన్న కొడుకే ఈ ప్రాంతంలో వదిలి వెళ్ళాడని, తన ఊరు కొడుకు పేరు చెప్పడానికి నిరాకరించిన వృద్ధుడు



మనస్సును చంపుకుని, అంతకు మించి ఏమీ చెప్పలేను అన్నట్లు యువకుల దృష్టికి తీసుకుని వెళ్ళాడు. దీంతో ఆ వృద్ధుడికి గత రెండు రోజులుగా ఆహారాన్ని అందిస్తూ బుధవారం దుమ్ముగూడెం యువకులు నూతన వస్త్రాలను, పాదరక్షలను అందించి భద్రాచలంలోని వృద్ధాశ్రమంలో చేర్పించారు. మానవత్వం చాటుకున్న దుమ్ముగూడెం యువకులు పూజారి రాజేష్, పూరెడ్డి అనుదీప్, వేముల సునీల్,కరుణాకర్, కేశవపట్నం గ్రామానికి చెందిన దైవ ప్రసాద్‌లను పలువురు అభినందిస్తున్నారు.

## విద్యుత్‌ఘాతానికి గురై వలస కార్మికుడు మృతి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని సీతారాంపురం గ్రామం వద్ద నిర్మిస్తున్న ఏకలవ్య పాఠశాల నిర్మాణ భవనంలో నిర్మాణ పనుల నిమిత్తం బీహార్ నుంచి వచ్చిన వలస కూలీ వికాస్ కుమార్ (27) విద్యుత్‌ఘాతానికి గురై గురువారం మృతిచెందాడు. మృతుడు గత కొంతకాలంగా కుటుంబ సభ్యులతో ఏకలవ్య పాఠశాల నిర్మాణ భవనం వద్ద ఉంటూ భవన నిర్మాణ పనులలో కూలీగా చేస్తున్నాడు. ఈ క్రమంలో బుధవారం విద్యుత్‌ఘాతానికి గురై అకస్మారక స్థితిలో పడి ఉండగా కుటుంబసభ్యులు అక్కడ పనిచేస్తున్న సిబ్బంది భద్రాచలంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. కాగా ... వైద్యులు అతడిని పరీక్షించిన అనంతరం వికాస్‌కుమార్ మృతిచెందాడని కుటుంబసభ్యులకు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

### -మృతుని కుటుంబానికి న్యాయం చేకూర్చాలి

బీహార్ రాష్ట్రం నుంచి పొట్టకూటి కోసం వలస వచ్చి సీతారాంపురం గ్రామంలోని ఫ్యాన్సీ కన్‌స్ట్రక్షన్స్ నిర్మిస్తున్న ఏకలవ్య పాఠశాల నిర్మాణ భవనాల్లో కూలీ పనులు చేస్తూ విద్యుత్ ఘాతానికి మృతిచెందిన వికాస్ కుమార్ కుటుంబానికి శాంతి కన్‌స్ట్రక్షన్స్ యాజమాన్యం న్యాయం చేయాలని సీపీఐ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. వారి కుటుంబసభ్యులను అన్ని విధాల ఆదుకోవాలని, నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

## నేరాలు-దారుణాలు

### టేకులపల్లిలో 144కేజీల బెల్లం పట్టివేత

టేకులపల్లి,(ప్రభాతవార్త), అక్టోబర్ 16:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండల కేంద్రంలోని అబ్కారీ జిల్లా టాస్క్‌ఫోర్స్ ఆధ్వర్యంలో బుధవారం తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో టేకులపల్లి మండల కేంద్రంలోని ఓ షాపులో నాటుసారా తయారీకి వాడే 8బాక్స్‌లు 144కేజీల బెల్లం పట్టుకున్నామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అసిస్టెంట్ సూపరింటెండెంట్ కరంచంద్ తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ గౌతమ్, సిబ్బంది హబీబ్, పాషా, రామకృష్ణ, గౌడ్, గురవయ్య, రమేష్, శ్రావణి పాల్గొన్నారు.

### మార్బుల్ కార్మికుడు అదృశ్యంపై కేసు నమోదు


క్రైమ్ ఖమ్మం అక్టోబర్ 16, ప్రభాతవార్త :



ఖమ్మం నగరంలోని ఖానాపురం ప్రశాంతి నగర్‌కు చెందిన మహ్మమ్మద్ ఖాజామియా (34) అదృశ్యంపై పోలీసులు కేసు నమోదు చేసిన వివరాలు ఇలా వున్నాయి. మార్బుల్ కార్మికుడుగా పనిచేస్తున్న సదరు వ్యక్తి ఇంట్లో పనికి వెళ్తున్నా అని చెప్పి ఇంటినుండి బయలుదేరి ఇల్లెందు క్రాస్ రోడ్డు అడ్డాకు వెళ్లిన అనంతరం కనిపించకుండ పోయాడు అతని వద్ద ఉన్న సైకిల్ భోజనం బ్యాగు అడ్డా వద్ద అక్కడే ఉండిపోయాయి తండ్రి కమాలుద్దీన్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

### దానావాయిగూడెంలో సుతారి మేస్త్రి అదృశ్యం

క్రైమ్ ఖమ్మం అక్టోబర్ 16, ప్రభాతవార్త :



ఖమ్మం నగరంలోని ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ పరిధిలో దానావాయిగూడెంలో నివసిస్తున్న షేక్ సైదులు (58) అనే సుతారి పని చేస్తున్న వ్యక్తి అదృశ్యంపై పోలీస్ స్టేషన్ ఫిర్యాదు నమోదయింది. మంగళవారం రాత్రి 9 గంటల సమయంలో పెవిలియన్ గ్రౌండ్ దగ్గర వాటర్ సర్వీస్ దగ్గరకు వెళ్తున్న అని చెప్పి తిరిగి ఇంటికి రాలేదు.బుధవారం ఉదయం వరకు కూడా రాలేదు చుట్టుపక్కల తెలిసిన వారికి ఫోన్ చేసిన ఆచూకి లభించలేదు. ఇంట్లో కూడా ఎలాంటి ఘర్షణలు కూడా లేవని ఫిర్యాదులో పేర్కొన్నారు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### నూతన దంపతులను ఆశీర్వదించిన మల్లిబాబు యాదవ్



కామేపల్లి, అక్టోబర్ 16, ప్రభాతవార్త

తాళ్ళగూడెం గ్రామానికి చెందిన పుచ్చకాయల హనుమంతు-లక్ష్మీ ల కుమారుడు గణేష్-మహేశ్వరిల వివాహం బుధవారం ఘనంగా జరిగింది.తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి చెందిన రాగం నరసింహారావు-లక్ష్మి ల కుమారుడు రామారావు-అనూష వివాహం కూడా ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్‌నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. యాదవ సంఘం పెద్దలు, గొర్రెల సంఘాల నాయకులు గతంలో గొర్రెల పథకం కొరకు డీడీలు తీసిన విషయంలో కొంత మందికి డబ్బులు రిఫండ్ కాలేదని వివరించగా పశు సంవర్ధక శాఖ జెడి ఆఫీస్‌లో ఆధార్ కార్డు, జిరాక్స్, డబ్బులు కట్టిన రశీదు, పాస్‌బుక్ జిరాక్స్‌తో పాటు దరఖాస్తును ఇచ్చినట్లయితే వారం రోజులలో సమస్య పరిష్కారమవుతుందని తెలిపారు. రాబోయే రోజులలో ప్రభుత్వం గొర్రెల పెంపకం దారులకు పథకాన్ని ప్రవేశపెట్టి గొర్రెలు ఇచ్చే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మద్దెబోయిన నరసయ్య, ఎర్రబోయిన నరసయ్య, కంపసాటి సురేష్, వెంకటస్వామి, పుచ్చకాయల ప్రభాకర్, అంగడాల నరేష్, రాగం నరసింహారావు దంపతులు, గుమ్మా శ్రీను, రామారావు, రామకృష్ణ,చల్లా రమేష్, పాల్గొన్నారు.




## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన ఆల్‌పెన్షనర్స్

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భద్రాచలం డివిజన్ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నాయకులు ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావును బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం పెన్షనర్స్ కార్యాలయానికి స్థలం కేటాయించాలని కోరుతూ వినతిపత్రంను అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ .. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్ళి తప్పనిసరిగా స్థలాన్ని కేటాయిస్తానని, భవన నిర్మాణానికి కూడా సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో డివిజన్ అధ్యక్షుడు బంధు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో చల్లగుళ్ళ నాగేశ్వరరావు, కే.ఎస్.ఎల్.వీ.ప్రసాద్, డీ.కృష్ణమూర్తి, సుబ్బయ్య చౌదరి, రాజబాబు, శివప్రసాద్, ఐలయ్య, రాజు తదితరులు ఉండగా కాంగ్రెస్ నాయకులు బోగాల శ్రీనివాస్‌రెడ్డి, కొండిశెట్టి కృష్ణ మూర్తి, వెంకట్‌రెడ్డి, ఎం.డీ.నవాబ్, రత్నం రమాకాంత్ పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ అనస్థీషియా డాక్టర్‌ల దినోత్సవ వేడుకలు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :




ప్రపంచ అనస్థీషియా డాక్టర్‌ల దినోత్సవం సందర్భంగా భద్రాచలంలోని అంబేద్కర్ సెంటర్‌లో గల ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్‌లో అనస్థీషియా డాక్టర్‌లందరూ ఘనంగా వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు డా.కోటిరెడ్డి, డా.లోకేష్, డా.మల్లేష్‌లు మాట్లాడుతూ .. సర్జరీలు జరిగేటప్పుడు అనస్థీషియా డాక్టర్‌ల యొక్క ప్రాముఖ్యత, వారి విలువైన సేవలు గురించి కొనియాడారు. ఐసీయూలో వారి సేవలు వెలకట్టలేనివన్నారు. అదేవిధంగా డా.రమేష్‌చంద్ర మాట్లాడుతూ .. ఆంగ్ల అక్షరమాలలో ఏ మొదటి వరుసలో ఎలా ఉంటుందో, ప్రపంచంలోని అనస్థీషియా వైద్యులు మొదటి వరుసలో ఉండి మానవాళికి సేవలు అందిస్తున్నారని అన్నారు. అనంతరం వైద్యులకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ట్రెజరర్ డా.సురేష్‌కుమార్ శాలువాతో సన్మానించారు. వైద్యులు డా.శివరామకృష్ణప్రసాద్, అబ్దుల్ లతీఫ్, నిఖిత తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లోకి చేరిన ఇద్దరు నూతన ఉపాధ్యాయులు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలంలో ఇద్దరు నూతన ఉపాధ్యాయులు బుధవారం విధుల్లోకి చేరారు. డీఎస్సీ 2024 ద్వారా ఎంపికైన ఇద్దరు ఎస్‌జీటీలైన టీ.రోజారాణి, ఎస్కే అమీనాభిలను ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలకు కేటాయించారు. ఈ సందర్భంగా ఎంఈవో టీ.రమ స్వాగతం పలికారు. ఇద్దరూ ఉపాధ్యాయులు బయోసైన్స్ సబ్జెక్టును బోధించనున్నారు. ఈ సందర్భంగా నూతనంగా విధుల్లో చేరుతున్న ఉపాధ్యాయులను ఉద్దేశించి ఎంఈవో మాట్లాడుతూ .. నూతన ఉపాధ్యాయులందరూ క్రమశిక్షణతో కాల నిర్ణయ పట్టికను పాటించి విద్యార్థులకు మంచి విద్యాబోధనతో వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసే విధంగా బోధించాలన్నారు.

## తలసేమియా వ్యాధి గ్రస్తుడికి ఆర్థిక సహాయం

### -దాతృత్వం చాటుకున్న వసుధ ఫౌండేషన్, భద్రాద్రి దేవస్థానం ఈవో రమాదేవి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



అనేక సంవత్సరాలుగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న తనుష్ అనే బాలుడికి బుధవారం వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకటరామరాజు ఆదేశాల మేరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరావు రూ.10వేలను భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి (ఈవో) ఎల్.రమాదేవి చేతులమీదుగా తనుష్ తల్లిదండ్రులకు అందజేశారు. బాలుడికి ఆరోగ్య పరిస్థితిని చూసి చలించిన ఈవో రమాదేవి కూడా తన వంతు సహాయంగా మరో రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వ్యాధిగ్రస్తుడి తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమై ధన్యవాదాలు తెలియజేశారు. తల్లిదండ్రులను ఈవో రమాదేవి ఓదార్చి ధైర్యం చెప్పారు.

## చర్ల మండలంలో డిగ్రీ కాలేజీను ఏర్పాటు చేయాలి

చర్ల, ప్రభాతవార్త :




చర్ల మండలం కేంద్రంలో బీఎస్ రామయ్య భవనంలో బుధవారం సీపీయం పార్టీ మండల కమిటీ సమావేశం కామ్రేడ్ పామర్ బాలాజీ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ .. చర్ల మండల కేంద్రంలో ఉన్నటువంటి విద్యార్థులపై చదువుల కొరకు సుదూర ప్రాంతాలకు వెళ్ళాల్సి వస్తుందని, కాబట్టి చర్లలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయడం వలన చర్ల మండల విద్యార్థిని, విద్యార్థులకు అనుకూలంగా ఉంటుందని, అదేవిధంగా మండలానికి ఇరు పక్కల ఉన్నటువంటి విద్యార్థిని, విద్యార్థులు కూడా వచ్చి చదువుకునే అవకాశం ఉంటుందని అన్నారు. అదేవిధంగా చర్ల అభివృద్ధికి తోడ్పడే విధంగా ఉంటుందని, కావున డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో సీపీయం జిల్లా కమిటీ సభ్యులు కొలగాని బ్రహ్మాచారి, సీపీయం పార్టీ మండల కార్యదర్శి అచ్చ రామారావు, మండల కమిటీ సభ్యులు బందెల చంటి, మండల కమిటీ సభ్యురాలు, పొడుపుగంటి సమ్మక్క, తాటి నాగమణి పాల్గొన్నారు.

## చర్ల టీఎస్ఎన్‌పీడీసీఎల్ ఏడీఈగా ప్రభాకర్‌రావు

చర్ల, ప్రభాతవార్త :

విద్యుత్ శాఖలో జనరల్ ట్రాన్స్‌ఫర్‌లో భాగంగా చర్ల అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్‌గా పీ.ప్రభాకర్‌రావు బుధవారం బాధ్యతలను స్వీకరించారు. ఇప్పటి వరకు ఏడీగా పనిచేసిన టీ.వేణు, ఐటిడిఏ భద్రాచలం ఏపీవో(పవర్)గా టీ.వేణు పదోన్నతిపై వెళ్ళడంతో పీ.ప్రభాకర్‌రావు ఏడీఈగా బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ సిబ్బంది ప్రభాకర్‌రావుకు పుష్పగుచ్ఛం అందజేసి సాదర స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఏఈ మోహన్‌రెడ్డి, ఎస్‌ఎల్‌ఐకేటీఎన్ మూర్తి, సిబ్బంది పీ.వెంకటేశ్వర్లు, టీ.విజయ్‌కుమార్, విక్రమ్, సందీప్, కారం శ్రీను, గంగాధర్, సాంబ, రాజ్యలక్ష్మి తదితరులు ఉన్నారు.



## నివాళులర్పించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండలం బుడ్డగూడెం ఒకే గ్రామానికి చెందిన సోడె సారయ్య, సోడే నరేష్ మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పాయం బుధవారం వారి నివాసానికి వెళ్ళి వారి పార్థివ దేహాలకు పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులను ఓదారి ధైర్యం చెప్పి రెండు కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఎమ్మెల్యే వెంట బూర్గంపహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమూద్‌ఖాన్, సోంపల్లి మాజీ సర్పంచ్ వీరాంజనేయులు, బంజర మాజీ ఉపసర్పంచ్ కైపు లక్ష్మీనారాయణరెడ్డి, సోంపల్లి మాజీ ఉపసర్పంచ్ సంతోష్, బూర్గంపహాడ్ మండల కాంగ్రెస్ నాయకులు కణితి కృష్ణ, కాటం వెంకటరామిరెడ్డి, ఎక్కటి వెంకటేష్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లోకి నూతన ఉపాధ్యాయులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :




దుమ్ముగూడెం మండలంలో 20 మంది ఉపాధ్యాయులు బుధవారం విధుల్లోకి నూతనంగా చేరారు. డీఎస్సీ 2024 ద్వారా ఎంపికైన 20 ఎస్‌జీటీలకు దుమ్ముగూడెం మండలం పరిషత్ ప్రాథమిక పాఠశాలలకు కేటాయించారు. ఈ సందర్భంగా దుమ్ముగూడెం విద్యావనరుల కేంద్రం వద్ద దుమ్ముగూడెం తహసిల్దార్ అశోక్‌కుమార్, ఎంఈవో సున్నం సమ్మయ్య చేతులమీదుగా ఉపాధ్యాయులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా విధుల్లో చేరుతున్న ఉపాధ్యాయులను ఉద్దేశించి దుమ్ముగూడెం తహసిల్దార్ మాట్లాడుతూ ... నూతన ఉపాధ్యాయులందరూ క్రమశిక్షణతో కాల నిర్ణయ పట్టికను పాటించి విద్యార్థులకు మంచి విద్యాబోధనతో వారి బంగారి భవిష్యత్తుకు బాటలు వేసే విధంగా బోధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎన్‌వో ఎ.వీ.రామారావు, ఏ.జే.ప్రభాకర్, వివిధ ఉపాధ్యాయ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలపై అవగాహన సదస్సు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ నమోదు శిక్షణ కార్యక్రమం భద్రాచలం పట్టణంలోని శ్రీనన్నపనేని మోహన్ జడ్పీహెచ్‌ఎస్ కొర్రాజులగుట్ట పాఠశాలలో మండల విద్యాశాఖాధికారి టీ.రమ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ శ్రీనివాసరావు మాట్లాడుతూ .. అర్హత కలిగిన ఉపాధ్యాయులు, అధ్యాపకులు నవంబర్ 6వ తేదీ లోపు ఓటర్ నమోదు ఫారం -19లో ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. విద్యాశాఖాధికారి టీ. రమ మాట్లాడుతూ .. అర్హత కలిగిన ఉపాధ్యాయులు వారి సర్వీసు సర్టిఫికేట్ కూడా ఫారమ్‌తో జతపరచాలని సూచించారు. ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ఆర్.వెంకటేశ్వర్లు, డిగ్రీ, జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యావనరుల కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రులకు సవాల్‌గా మారిన సిఎంఆర్ ధాన్యం కుంభకోణం

(మొదటి పేజీ తరువాయి..)

చేపట్టి పాలన సాగిస్తున్న జిల్లాలో బందర్ నుంచి వచ్చిన వలస పక్షి 81కోట్ల60లక్షల90వేల635రూపాయల సిఎంఆర్ ధాన్యాన్ని రాజమార్గాన దోచుకున్నారు. జిల్లాలో ఇప్పటి వరకు ఇంతటి స్థాయిలో పేదల బియ్యాన్ని బుక్కిన ఘనత ఈ బందర్ వలస పక్షే కావడం గమనార్హం. బ్రతకడానికి వ్యాపారం పేరుతో జిల్లాకు వచ్చి అధికారంలో ఉన్న బీఆర్ఎస్ నేతలతో అంటగాగి అధికారంలో ఎవరుంటే వాళ్ల పంచన చేరి సిఎంఆర్ ధాన్యాన్ని దిగమింగింది. ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం గుండ్రాతి మడుగు గ్రామంలో ఎస్ఏఆర్ పేరుతో ఎం.రమాజ్యోతి యజమానిగా ఆమె భర్త బాలకృష్ణ ప్రసాద్ నేతృత్వంలో రైస్‌మిల్లును ఏర్పాటు చేశారు. ఒక పథకం ప్రకారం అధికారులతో కుమ్మకై సిఎంఆర్ ధాన్యాన్ని తమ మిల్లుకు కేటాయించిన దాని కంటే అదనంగా మరో వంద శాతం ధాన్యాన్ని ఉన్నతాధికారుల చేతులు తడిపి వరి ధాన్యాన్ని తన మిల్లుకు కేటాయింపు చేసుకున్నారు. రాష్ట్రానికి ప్రభుత్వం మిల్లింగ్‌చార్జిలతో పాటు ఇతర ఖర్చులను చెల్లించగా మిల్లు అడించగా వచ్చిన బియ్యాన్ని ప్రభుత్వానికి సివిల్‌సప్లయి శాఖ ద్వారా అప్పగించాల్సి ఉంది. కానీ ధాన్యాన్ని కేటాయింపులు చేసుకొని మిల్లు ఆడించి వచ్చిన బియ్యాన్ని బహిరంగ మార్కెట్‌లో అమ్ముకొని 81కోట్ల పైచిల సొమ్మును యజమానులు తన జేబుల్లోకి మళ్లించుకోగా సివిల్ సప్లయి అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. 2022-23లో 41కోట్ల రబీ ధాన్యం బకాయి ఉంది. ఈ స్థితిలో ఎస్ఏఆర్ రైస్ మిల్లును బ్లాక్ లిస్టులో పెట్టాల్సిన సివిల్ సప్లయి అధికారులు తిరిగి 2023-24 ఖరీఫ్‌లో మరో 40కోట్ల ధాన్యాన్ని కేటాయించడం పట్ల జిల్లాలో చర్చనీయాంశమైంది. రైస్ మిల్లర్ల యజమానుల సంఘం జిల్లా అధ్యక్షులు బొమ్మ రాజేశ్వరరావు సైతం ఆ మిల్లు యజమానుల వ్యవహార శైలిపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తూ ఉన్నత అధికారులకు లేఖ వ్రాస్తూ బాధ్యతరహిత్యాంగా వ్యవహరించాల్సిన అధికారులు మాముళ్లకు కక్కుర్తిపడటం వల్లే ధాన్యం దారిమళ్లిందనే ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి. ధాన్యాన్ని కూడా తమ యజమాని తన మిల్లులోనే ఆడించి వచ్చిన బియ్యాన్ని రాజమార్గాన జిల్లా సరిహద్దులు దాటించి అమ్ముకోవడం విశేషం. ఇంత జరుగుతున్న డిఎంఓగా డిఎస్‌వోగా బాధ్యతలు నిర్వహిస్తున్న పొరుగుసేవల నుంచి వచ్చిన అధికారిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కోట్ల రూపాయల పేదల బియ్యాన్ని దారి మళ్లించిన వైనంలో యజమానితో సంబంధాలు ఉన్న అధికారులపై కనీస చర్యలు కూడా తీసుకోకపోవడం పట్ల ఆమెకు ఉన్న రాజకీయ పలుకుబడి ఏ స్థాయిలో ఉందో అర్ధమవుతోంది. కేవలం సంబంధం లేని చిరు ఉద్యోగులను బాధ్యులను చేస్తూ చేతులు దులుపుకోవడం పట్ల ఆ శాఖలోనే చర్చనీయాంశమైంది. పేదలకు పంపిణీ జరగాల్సిన బియ్యాన్ని బడాచోరులు దారి మళ్లించడం దానికి సంబంధించిన ఉన్నతాధికారులపై చర్యలు తీసుకోకపోవడంతో వారికి ఉన్న రాజకీయ పలుకుబడి పట్ల జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

**- ప్రేక్షక పాత్ర పోషించిన ఖాకీలు -**

సిఎంఆర్ ధాన్యాన్ని దోపిడి చేసిన సంఘటనలో ప్రభుత్వం యజమానులపై క్రిమనల్ కేసులతో పాటు 420, రెవెన్యూ రికవరి యాక్ట్ క్రింద కేసులు నమోదు చేసి చట్టానికి పట్టించాలని చేసిన విజ్ఞప్తిని పోలీస్‌శాఖ నిర్లక్ష్యంగా వ్యవహరించింది. దారి మళ్లించిన తదనంతరం రైస్ మిల్లింగ్‌లోనే ఉండి కొందరు అధికారులు రాజకీయ నాయకుల ఒత్తిళ్ల వల్లే ఈ సంఘటన జరిగిందని బహిరంగంగా ప్రకటించి అక్కడే ఉన్నప్పటికి పోలీసులు ఆరెస్ట్ చేయలేదు. చిన్న సంఘటనలకే స్టేషన్లకు పిలిపించి హడాహుడి సృష్టించే పోలీసులు కూతవేటు దూరంలో వైరా ఏసిపి కార్యాలయం, దాని పక్కనే సిఐ ఆఫీస్ కార్యాలయం, మరో పక్క కొణిజర్ల పోలీస్ స్టేషన్ ఉంది. కానీ పోలీసులు ప్రేక్షక పాత్ర వహించడంతో వారు పరారయ్యారు. అటు తర్వాత మిల్లు యజమానులు తప్పించుకుకుని తిరుగుతున్నారని పోలీసులు చేతులు దులుపుకోవడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**ఎస్ఏఆర్ మిల్లు ఆస్తులు వేలం వేస్తాం - జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్**

ఎస్ఏఆర్ రైస్ మిల్లు 2022 -23 రబి, 2023-24 ఖరీప్‌లకు సంబంధించి 81.60కోట్ల బకాయి పడిందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ సొమ్మును రెవెన్యూ రికవరి యాక్ట్ ప్రకారం డిపాజిటర్ అయినందున ఆస్తులను వేలం వేస్తామని పేర్కొన్నారు. యాజమానికి బాకి పడ్డ సొమ్మును పూడ్చాల్సిందిగా ప్రభుత్వం జారి చేసిన నోటిసు గడువు ముగిసిందని కాని డిపాజిటర్ నుంచి ఎలాంటి ప్రకటన రాకపోవడంతో 2వసారి కూడా నోటిసు జారీ చేసినట్లు తెలిపారు. యాజమాని డిపాజిటర్ అయినందున సిఎంఆర్ ధాన్యం రికవరి చేసేంత వరకు ప్రభుత్వ యంత్రాంగం తగు చర్యలు చేపడుతుందని వివరించారు.

## విద్యను అట్టడుగు వర్గాలకు దూరం చేస్తున్న ప్రభుత్వాలు

### - బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామేష్

*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 16 - ప్రభాతవార్త:*



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చర్యల వల్ల అట్టడుగు కులాల, అట్టడుగు వర్గాల విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం పొంచి ఉందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ విమర్శించారు., బుధవారం విడుదల చేసిన ప్రకటనలో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలు తీసుకుంటూ విద్యారంగాన్ని సంక్షోభంలోకి నెట్టేస్తుందని ప్రజాపాలన పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం మూస ధోరణిని అవలంభిస్తుందని, విద్యారంగానికి 15 శాతం నిధులను కేటాయిస్తామని మేనిఫెస్టోలో ప్రకటించి బడ్జెట్‌లో కేవలం 7.3 శాతం నిధులను మాత్రమే కేటాయించిందని, అదే విధంగా 2014 బడ్జెట్‌లో విద్యారంగానికి కేంద్రంలోని మోడీ సర్కార్ 6 శాతం నిధులను కేటాయించగా, 2024 నాటికి అవి 2.5 శాతానికి తగ్గించారని పేర్కొన్నారు.

## జీఎం కార్యాలయంలో సహపంక్తి భోజనాలు

*రుద్రంపూర్, అక్టోబర్ 16 - ప్రభాతవార్త:*



ఏరియా జీఎం శాలెంరాజు ఆధ్వర్యంలో బుధవారం ఏరియాలోని జీఎం కార్యాలయంలోని అమ్మవారి ఆలయంలో దసరా నవరాత్రులు పురస్కరించుకొని నిర్వహిస్తున్న మహా అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ... కొత్తగూడెం ఏరియా సింగరేణి ప్రాంతాలన్నీటిలోకి మత సామరస్యానికి ప్రతీక అని, ఒకరిని ఒకరు గౌరవిస్తూ అన్ని మతాల వారు అన్ని పండుగలను కలిపి జరుపుకునే సంప్రదాయం చాలా గొప్పదని అన్నారు. దసరా సందర్భంగా దేవీ నవరాత్రులను ముగించుకొని కొత్తగూడెం ఏరియాలోని ప్రతీ గని, డిపార్ట్‌మెంట్‌లలో సహపంక్తి భోజనాలను ఏర్పాటు చేసుకొని అందరినీ ఆహ్వానించి మనమంతా ఒక్కటే అని ఐక్యతను చాటడమే ఈ మహా అన్నదానం భోజనాల ముఖ్య ఉద్దేశమని అన్నారు., అనంతరం అందరితో కలిసి భోజనం చేశారు. ఏఐటీయూసీ నుంచి మల్లికార్జున్‌రావు, ఐఎన్‌టీయూసీ నుంచి ఎండీ రజాక్, ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు ఎంవీ నరసింహారావు, జీఎం యూజీ మైన్స్ రఘురాంరెడ్డి, జీఎం రాంకుమార్‌రావు, జీఎం సీహెచ్ పీఎస్ఎం తిరుమలరావు, ఎస్‌వోటు జీఎం కోటిరెడ్డి, రామకృష్ణ, హనా సుమలత, ఏరియా ఇంజనీర్ సూర్యనారాయణ రాజు, డీజీఎం శివకేశవరావులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో వ్యక్తి మృతి



*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

గత కొన్ని సంవత్సరాలుగా హరిత హోటల్‌లో సెక్యూరిటీగా, ఓటీసీగా పనిచేసిన నరసింహారావు అనే కార్మికుడు గుండెపోటుతో మరణించాడు. దీంతో కుటుంబసభ్యులు, దళితసంఘాలు బుధవారం హరిత హోటల్ ముందు మృతదేహంతో ఆందోళన చేశారు. అకారణంతో విధుల్లో నుంచి తొలగించారని, తిరిగి ఉద్యోగం ఇవ్వమని అడిగితే అమర్యాదగా మాట్లాడారని, దీంతో మనస్థాపానికి గురైన నరసింహారావు గుండె పోటుతో మరణించాడని వాపోయారు. నరసింహారావు మృతికి హరిత హోటల్ యాజమాన్యమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన చేరుకుని ఆందోళనకారులతో మాట్లాడి ఆందోళన విరమిపజేశారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు సీఐ సంజీవరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జయముఖిలో హృదయ పునరుద్ధరణ దినోత్సవం వేడుకలు

*చెన్నారావుపేట, అక్టోబర్ 16, ప్రభాతవార్త*

స్థానిక జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలో బుదవారం ప్రపంచ హృదయ పునరుద్ధరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 16న చేపట్టే వేడుకల్లో భాగంగా హృదయ స్తంభన గురించి అవగాహన పెంచడం ప్రజలకు కార్డియో- పల్మనరీ- రీససిటేషన్(సీపీఆర్) నిర్వహించారు. సీపీఆర్ అవుట్- ఆఫ్- హాస్పిటల్ హార్ట్ అరెస్ట్ నుండి మనుగడ అవకాశాలను గణనీయంగా మెరుగుపరుస్తుంది. వివరించారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## డ్రగ్స్ నివారణపై సీఐ శివప్రసాద్ అవగాహన సదస్సు





*కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 16 - ప్రభాతవార్త:*

డ్రగ్స్ నివారణపై కొత్తగూడెంలోని ఐటీఐ కాలేజీ, మేదరబస్తీ, స్టూడెంట్స్‌కు సీఐ శివప్రసాద్ ఆధ్వర్యంలో అవగాహన నిర్వహించారు., జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఆదేశాల మేరకు డీఎస్పీ రెహమాన్ ఆదేశానుసారం త్రీటౌన్ సీఐ ఆధ్వర్యంలో మేదరబస్తీలో ఉన్న ఐటీఐ కాలేజీలో విద్యార్థులకు బుధవారం అవగాహన కల్పించారు. ప్రతీ ఒక్కరూ మత్తుకు బానిసలు కాకుండా వారిని నమ్ముకున్న కుటుంబాలు రోడ్డున పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. గంజాయికి సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. సమాచారం తెలిపిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్‌లు పాల్గొన్నారు.

## దేవీనవరాత్రుల సందర్భంగా అన్నదానం - పాల్గొన్న కోనేరు సత్యనారాయణ



*రుద్రంపూర్, అక్టోబర్ 16 - ప్రభాతవార్త:*

గత 25 సంవత్సరాలుగా రుద్రంపూర్ సెంటర్‌లో సంఘటిత ఆటో కార్మికుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవీ నవరాత్రుల అన్నదాన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కోనరేరు సత్యనారాయణ (చిన్ని) పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. మొదట దుర్గాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తర్వాత భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమర్, సాగర్, బడే రమేష్, రావి రాంబాబు, రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో రెజ్లింగ్ అకాడమీ ఏర్పాటుకు కృషి చేస్తాను

*కొత్తగూడెం స్పోర్ట్స్, అక్టోబర్ 16 - ప్రభాతవార్త:*



సీఎం కప్ టార్చ్ ర్యాలీ సందర్భంగా కొత్తగూడెం విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డిని జిల్లా రెజ్లింగ్ అసోసియేసన్ ప్రధాన కార్యదర్శి పి.కాశీహుస్సేన్, ఉపాధ్యక్షుడు ఆదినారాయణలు మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లాలో రెజ్లింగ్ క్రీడకు ఎంతో ఆదరణ ఉందని, ఈ క్రీడ పట్ల ఏజెన్సీ ప్రాంతాల్లో ఎంతో ఆసక్తి కనపరుస్తారని, పలు రాష్ట్ర, జాతీయ స్థాయిలో సైతం అనేక పతకాలు సాధించారని అన్నారు. మెరుగైన శిక్షణ కోసం జిల్లాలో రెజ్లింగ్ అకాడమీ ఏర్పాటు చేస్తే జాతీయ స్థాయితో పాటు అంతర్జాతీయ స్థాయిలో కూడా ప్రతిభ కనపరుస్తారని తెలిపారు. స్పందించిన ఆయన జిల్లాలో రెజ్లింగ్ అకాడమీ ఏర్పాటుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి పరంధామరెడ్డి, రమేష్, మొగిలి, నిహారిక పాల్గొన్నారు.

# ప్రమాదబాధితులకు పశువైద్యుల సంఘం సహాయం



**ములకలపల్లి, అక్టోబర్ 16 ప్రభాతవార్త:**
మండలంలో ఇటీవల ఆటోను కారు ఢీ కొన్న రోడ్డు ప్రమాదంలో స్కూల్ పిల్లలుకు గాయాలు కావడం, ఒక బాబు చనిపోవడం జరిగింది. ఈ క్రమంలో ఈ విషయం తెలుసుకొని చలించిన తెలంగాణ రాష్ట్ర పశువైద్యుల



సంఘం ఆధ్వర్యంలో బుధవారం ప్రమాదబాధిత కుటుంబాలను పరామర్శించి వారికి ఆర్థిక సహాయం చేశారు. సంఘం ఆధ్వర్యంలో నాలుగు కుటుంబాల వైద్య ఖర్చుల నిమిత్తం రూ.1లక్ష ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రమేష్‌బాబు మాట్లాడుతూ స్కూల్ పిల్లలు పాఠశాలలకు వెళ్లే టప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఈ దుర్ఘటన చాలా బాధాకరమని అన్నారు. ఇలాంటివి పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు డాక్టర్ బానోత్ రాజేశ్వర్, సీనియర్ డాక్టర్ బద్దులాల్, డాక్టర్ సంతోష్, మండల పశువైద్యాధికారి డాక్టర్ బి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాలో అంతరాయం

**భద్రాచలం, ప్రభాతవార్త :**
పాల్వంచ మండలంలోని సీతారాంపట్నం 220 కేవీ సబ్‌స్టేషన్ నుంచి భద్రాచలం ఎటపాక వచ్చే 132 కేవీ విద్యుత్ టవర్ లైన్ మరమ్మత్తులు చేపడుతుండడంతో గురువారం ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు భద్రాచలం డీఈ జీవన్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. దీంతో భద్రాచలం పట్టణంతో పాటు, దుమ్ముగూడెం, చర్ల, బూర్గంపహాడ్ మండలాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని వివరించారు. కావున వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు. భద్రాచలం వచ్చే భక్తులకు ఇబ్బంది కలుగకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.

# వైభవోపేతంగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం వైభవోపేతంగా



సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వామి కోటి రామస్వరూప్ ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్య పూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్ర స్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చ రణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

# రైతుల శ్రేయస్సే పాల్వంచ సొసైటీ పాలకవర్గం లక్ష్యం: కొత్వాల




**పాల్వంచ టౌన్, అక్టోబర్ 16 - ప్రభాతవార్త:**
పాల్వంచ మండలంలోని రైతుల శ్రేయస్సే లక్ష్యంగా సొసైటీ పాలకవర్గం కృషి చేస్తుందని పాల్వంచ కో ఆపరేటీవ్ సొసైటీ చైర్మన్, డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. సొసైటీ సాధారణ సమావేశం కార్యాలయంలో నర్విహించారు. రైతులకు రుణాలు పంపిణీ సబ్సిడీపై విత్తనాలు, ఎంఆర్‌పీ ధరలకు ఎరువులు పంపిణీ చేస్తున్నామన్నారు. రైతులు దళారుల బారిన పడకుండా పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం మద్దతు ధరలకు కొనుగోలు చేస్తుందని అన్నారు. వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, డైరెక్టర్లు కనగాల నారాయణ, పాపారావు, జనార్ధన్‌రెడ్డి, మైనేని వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.

# మెప్మా సిబ్బంది సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా: కొత్వాల



**పాల్వంచ టౌన్, అక్టోబర్ 16 - ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మెప్మా సిబ్బంది సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు., బుధవారం పాత పాల్వంచలోని కొత్వాల స్వగృహంలో మెప్మా ఆర్‌పీలుగా పనిచేస్తున్న సిబ్బంది కొత్వాలను కలుసుకొని సమస్యలపై వినతి పత్రం అందించారు. రాష్ట్రంలో డ్వాక్రా గ్రుపుల ద్వారా మహజిళలకు స్వయం ఉపాధి, పొదుపు, ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తున్న ఆర్‌పీలు సరైన వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, వారికి వేతనాలు పెరిగేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, పెద్దమ్మగుడి మాజీ డైరెక్టర్ ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, మెప్మా ఆర్‌పీల యూనియన్ నాయకులు సంధ్యా, దుర్గేశ్వరి, కృష్ణవేణి, స్వరూప, ఆదిలక్ష్మీ, నిర్మల, మంజుల, సామ్రాజ్యం, గౌతమీ, నాగమణి, సుభద్ర, రాణి, నాగమణి, జ్యోతి పాల్గొన్నారు.

# నేడు దేవాలయంలో ఛండీహోమం



**పాల్వంచ టౌన్, అక్టోబర్ 16 - ప్రభాతవార్త:**
మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసిన కనకదుర్గ దేవస్థానం పెద్దమ్మగుడిలో పౌర్ణమి సందర్భంగా గురువారం ఛండీహోమం నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో రజినికుమారి ఒక ప్రకటనలో తెలిపారు., ఈ ఛండీహోమం జరిపించుకున్న భక్తులకు అమ్మవారు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగజేయును. హోమంలో పాల్గొనే వారు రూ.2516 చెల్లించి టికెట్ పొంది మీ గోత్రనామాలు నమోదు చేసుకోవాలని, మరింత సమాచారం కోసం 6303408458 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.




## పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ

# సీతాయిగూడెంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన

## ప్రతీ ఒక్కరూ ఇన్సూరెన్స్ చేయించుకోవాలి: మేనేజర్



**ములకలపల్లి, అక్టోబర్ 16 ప్రభాతవార్త:**
మండల పరిధిలోని సీతాయిగూడెం గ్రామంలో ఎస్‌బిఐ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జన్ సురక్ష అనే సెంట్రల్ గవర్నమెంట్‌కు సంబంధించిన భీమా ప్లాన్స్‌పై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ములకలపల్లి బ్రాంచ్ ఎస్‌బిఐ మేనేజర్ రవీంద్ర పాల్గొని మాట్లాడుతూ బ్యాంక్ ఖాతాలు లేని వారికి పిఎం జన్‌ధన్ యోజన క్రింద ఖాతాలు తెరిచి పాస్‌బుక్‌లు ఇచ్చారు. అకౌంట్ తీసుకున్న ప్రతీ ఒక్కరూ, అలాగే ఉన్నవారు కూడా ఈ పిఎం జీవన్ జ్యోతి భీమా యోజన రూ.436లు, అలాగే పిఎం సురక్ష భీమా యోజన కింద ఒక ఏడాదికి రూ.20 కట్ట దీని నుండి వచ్చే లబ్ది పొందాలని తెలిపారు. కావున ప్రతీ ఒక్కరూ తప్పకుండా ఇన్సూరెన్స్‌లు చేయించుకొని బ్యాంకులలో అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం సెంట్రల్ ఫర్ ఫైనాన్షియల్ కౌన్సిలర్ నవీన్‌బాబు మాట్లాడుతూ మేము మీ దగ్గరికి వచ్చి ఖాతాలు లేని వారికి ఖాతాలు తెరవడం, భీమా ప్లాన్స్ లేనివారికి భీమా ప్లాన్స్ చేపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ , కౌన్సిలర్‌లు, ఇతర సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఐఎఫ్‌టియు విలీన సభను జయప్రదం చేయండి



**ములకలపల్లి, అక్టోబర్ 16 ప్రభాతవార్త:**
ఈనెల 20న హైదరాబాద్‌లో జరిగే టియుసిఐలో ఐఎఫ్‌టియు విలీన సభను జయప్రదం చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య జిల్లా నాయకులు నిమ్మల రాంబాబు పిలుపునిచ్చారు. ఈమేరకు మండల కేంద్రం ములకలపల్లిలో బుధవారం విలీనసభ పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ దేశంలో 14 రాష్ట్రాలలో సంఘటిత, అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న 3 విప్లవ కార్మిక సంఘాలు ఒకే సంఘంగా ఏర్పడుతున్న క్రమంలో గత 40ఏళ్ళుగా ఐఎఫ్‌టియుగా పనిచేస్తున్న సంఘం పేరును టియుసిఐగా నామకరణం చేస్తూ ఈ సభ హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతుందని కావున ఈ సభకు అన్ని వర్గాల కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్‌మాస్‌లైన్ జిల్లా నాయకులు నూపా భాస్కర్, ప్రగతిశీల మహిళా సంఘ నాయకురాలు నూపా సరోజిని, ఐఎఫ్‌టియు నాయకులు వేల్పుల రమేష్, కీసరి వెంకటేశ్వర్లు, బత్తుల ఆంజనేయులు, ఓరుగంటి శ్రీనివాస్, పివైఎల్ నాయకులు తాటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పేదల పక్షాన పోరాడేది ఎర్రజెండానే

## సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు



*బోనకల్, ప్రభాతవార్త*

కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో జక్కా నాగభూషణంనకు సముచిత స్థానం ఉంటుందని, చిరస్మరణీయుడిగా నిలిచాడని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అన్నారు. మండలంలోని ముష్టికుంట్ల గ్రామంలోని సిపిఐ సీనియర్ నాయకులు జక్కా నాగభూషణం ప్రథమ వర్ధంతి సభను సిపిఐ గ్రామశాఖ ఆధ్వర్యంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన పవర్ అధ్యక్షతన మంగళవారం నిర్వహిం చారు. తొలుత నాగభూషణం చిత్రపటా నికి పలువురు పూలమాల వేసి నివాళ్లర్పించారు.

ఈ సందర్భంగా పోటు మాట్లాడుతూ రాష్ట్రం దాటిపోతే టిఆర్ఎస్ జెండా కనపడదని, దేశం దాటిపోతే కాంగ్రెస్, బిజెపి జెండాలు కనపడవని, దేశదేశాన ఖండ ఖండాన కన్పించే ఏకైన జెండా ఎర్రజెండా అని అన్నారు. ప్రపంచంలోని అన్ని దేశాల్లో కష్టజీవుల కోసం, పేదల కోసం నిరంతరం పోరాటాలు చేసి తమ ప్రాణాలను పణంగా పెట్టి ఎర్రజెండాను ఎరుపు ఎక్కించారని అన్నారు. ఎర్రజెండాను ఆఫీసులో తయారు చేసింది కాదని, ఎవరో తయారు చేసి అతికించింది కాదని, కష్టజీవులు, కార్మికులు 8 గంటల పని నినాదంలో జరిగినటువంటి మహోన్నత పోరాటంలో కార్మికుల రక్తం ఏరులై ప్రవహిస్తే బతికున్న వారు వారి చొక్కాలను ఎర్రని నెత్తుటిలో ముంచి ఎగరేసిన జెండా ఈ ఎర్రజెండా అని అన్నారు. త్యాగాలతో పుట్టిన ఈ జెండాను కష్టజీవులు పేదలు భుజాన వేసుకుని రోడ్లమీదకు వచ్చి అనేక హక్కులను, చట్టాలను సాధించిన ఘనత ఈ ఎర్రజెండాది అన్నారు. కాంగ్రెస్ పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ కంటే ముందు ఆవిర్భవించినా అనే పేర్లు మార్చుకుని అనేకు గుర్తులు మార్చుకుని ఇందిరా కాంగ్రెస్‌గా 1972లో రూపు దాల్చిందని అన్నారు. 1925 డిసెంబర్ 26న కాన్పూరులో జరిగిన మహాసభలో కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించింద న్నారు. కంకి, కొడవలి గుర్తు ఎన్నికల గుర్తుగా నేటికి పోరాటాలు చేస్తుందన్నారు. దేశ రాజకీయాల్లో సగర్వంగా కష్టజీవుల కోసం, పేదల కోసం నిలబడ్డ ఏకైక పార్టీ అని అన్నారు. తన జీవిత చరమాంకం వరకు కమ్యూనిస్టు జెండాను వీడని జక్కా నాగభూషణం ధన్యజీవి అని కొనియాడారు. ఈ దేశంలోని ఏ పార్టీకి లేని చరిత్ర ఒక కమ్యూనిస్టు పార్టీకే ఉందని, కమ్యూనిస్టు పార్టీకి వారసుడిగా, కార్యకర్తగా, మండల నాయకునిగా, జిల్లా నాయకునిగా పేరు పొందారని కొనియాడారు. పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో ఎనలేని కృషి చేశారని అన్నారు. మండల కేంద్రంలో నిర్మించే తూము ప్రకాశ్ భవన్ నిర్మాణ పనులను ఆయనకే అప్పగించామని, అనేక గ్రామాల నుంచి విరాళాలు సేకరించి కార్యాలయ నిర్మాణంలో కీలక భూమిక పోషించారని అన్నారు. కార్యాలయ ప్రారంభ దశలో ఆయన మృతి చెందడం బాధాకరమన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, రావి శివరామకృష్ణ, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, ముష్టికుంట్ల పిఏసిఎస్ చైర్మన్ బోయినపల్లి వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి సభ్యులు బంధం శ్రీనివాసరావు, రజక సంఘం జిల్లా కార్యదర్శి తమ్మారపు బ్రహ్మయ్య, చింతకాని మండల సిపిఐ కార్యదర్శి పావులూరి మల్లిఖార్జునరావు, సిపిఎం మండల కమిటీ సభ్యులు కందికొండ శ్రీనివాసరావు, సిపిఐ నాయకులు ఏలూరి పూర్ణచందర్‌రావు, తోటపల్లి ఆనందరావు, వల్లబోయిన వీరభద్రం, మరీదు వెంకటేశ్వర్లు, సిపిఐ గ్రామశాఖ కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, సిపిఐ గ్రామ నాయకులు బోయినపల్లి బసవయ్య, కొంగర భాస్కర్‌రావు, తీగల వెంకటేశ్వర్లు, కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## రావినూతల చర్చి నిర్మాణానికి మంత్రి పొంగులేటి విరాళం



*బోనకల్, అక్టోబర్ 16, ప్రభాతవార్త*

మండలానికి చెందిన కాంగ్రె స్ ముఖ్య నాయకుల విజ్ఞప్తి మేరకుతెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రావినూతల గ్రామంలో నిర్మిస్తున్న చర్చికి రూ.20వేల విరాళం అందజేశారు. బుధవారం ఖమ్మంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో విరాళం అందజేశారు. భవిష్యత్తులోనూ చర్చి అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా చర్చి నిర్వాహకులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఉమ్మినేని కృష్ణ, బాగం నాగేశ్వరరావు, చర్చి నిర్వాహకులు ఏసుపోగు ప్రభాకర్, తాళ్లూరి రత్నం, తాళ్లూరి ఏసు, తుడుం ప్రసాద్, తాళ్లూరి సామియేలు, కాంపాటి జాన్, తాల్లూరి వెంకటి తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన పోటు



*బోనకల్, అక్టోబర్ 16, ప్రభాతవార్త*

మండలంలోని మోటమర్రి గ్రామానికి చెందిన సిపిఐ నాయకులు, గీత పారిశ్రామిక సంఘం మాజీ అధ్యక్షులు మరీదు మల్లయ్య తృతీయ కుమారుని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి యంగల ఆనందరావు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, శాఖ కార్యదర్శి బుర్రి నాగేశ్వరరావు, బసవయ్య, తోటపల్లి ఆనందరావు తదితరులు ఉన్నారు.

## 16 మంది ఉపాధ్యాయులు విధుల్లో చేరిక

*బోనకల్, అక్టోబర్ 16, ప్రభాతవార్త*



ప్రభుత్వం ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడంతో బోనకల్ మండలానికి నూతనంగా 16 మంది ఉపాధ్యాయులు బుధవారం విధుల్లో చేరారు. 11 మంది ఉపాధ్యాయులు ప్రాథమిక పాఠశాలలో, ఐదుగురు ఉన్నత పాఠశాలలో విధుల్లో చేరారు. నూతన ఉపాధ్యాయులకు స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా నియామక పత్రాలను ఎంఇఓ దామాల పుల్లయ్య అందజేసి పాఠశాలల్లో చేర్చుకున్నారు. అంకిత భావంతో పనిచేసి విద్యాభివృద్ధికి దోహద పడాలని సూచించారు. నూతన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు.

## సీజ్ చేసిన ఇసుకకు వేలం - రూ.1.73 లక్షలకు అమ్మకం

*మధిర అక్టోబర్ 16, ప్రభాతవార్త :*



రెవిన్యూ పోలీస్ అధి. కార్యాలయ సంయుక్తంగా దాడులు నిర్వహించి సీజ్ చేసిన ఇసుకకు బుధవారం వేలం నిర్వహించగా రూ.1,73,000లకు స్థానికులు పాడుకున్నారు. రెవిన్యూ కార్యాలయం ఆవరణలో ఉన్న ఈ ఇసుకను మైనింగ్ శాఖ నిర్దేశించిన క్యూబిక్ మీటర్ రూ.642 ల కనీస రేటుతో 143 క్యూ.మీ. ఇసుకకు వేలం పాటను తాహాశీల్దార్ రాళ్ళబండి రాంబాబు నిర్వహించారు. ఇసుకకు వ్యాపారం నిర్వహించే వారితో పాటు ఖమ్మంకు చెందిన ఒకరిద్దరు కాంట్రాక్టర్లు ఈ వేలంపాటలో పాల్గొన్నారు. ఊహించిన దానికంటే రెట్టింపు ధరకు ఇసుకను మధిరకు చెందిన రామ్ గంగాధర్ రూ. 173000లకు పాటను దక్కించుకున్నట్లు తాహాశీల్దార్ తెలిపారు. మధిర నియోజకవర్గ పరిధిలో ఇసుక విక్రమాలు అక్రమ రవాణాపై కఠినంగా వ్యవహరించాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఇచ్చిన ఆదేశాల మేరకు పోలీస్ శాఖ రెవిన్యూ శాఖలు మీడియాకు ప్రకటనలు విడుదల చేసి చర్యలకు ఉపక్రమించిన సంగతి తెలిసందే ఈ క్రమంలో అధికారికంగా తరలించుకునేందుకు వీలు కలిగిన ఇసుకను దక్కించుకునేందుకు వేలం పాటలో పోటీపడి పాట పాడడం ద్వారా ఇసుకకు ఉన్న డిమాండ్‌ను వెల్లడించిందని వేలంపాటలో పాల్గొన్నావారు వెల్లడించడం గమనార్హం.

## పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను అప్పగించిన రూరల్ ఎస్ఐ

*మధిరరూరల్, అక్టోబర్ 16, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని సిరిపురం, నిధానపురం, దెందుకూరు గ్రామాలకు ముగ్గురు వ్యక్తులు ఇటీవల తమ సెల్‌ఫోన్లను పోగొట్టుకున్నారు. ఈమేరకు మధిర రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదులు చేశారు. సీఈఐఆర్ పోర్టల్‌లో విచారణ జరిపి పోగొట్టుకున్న ఫోన్లను ట్రేస్ చేసి బుధవారం రూరల్ ఎస్ఐ లక్ష్మీభార్గవి ఆ సెల్‌ఫోన్లను బుధవారం బాధితులకు అందజేశారు.

## మధిర కమీషనర్ గా సంపత్‌కుమార్

*మధిర అక్టోబర్ 16, ప్రభాతవార్త :*



మధిర మున్సిపాలిటీ కమీషనర్‌గా విధులు నిర్వహిసునతన్న షఫీ ఉల్లాను బదిలీ చేస్తూ మున్సిపల్ శాఖ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈయనను ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ సహాయ కమీషనర్‌గా బదిలీ చేశారు. ఈయన స్థానంలో ప్రస్తుతం ఖమ్మం కార్పొరేషన్‌లో సహాయ కమీషనర్‌గా విధులు నిర్వహిస్తున్న సంపత్‌కుమార్ ను నియమించారు. మధిర మున్సిపల్ కమీషనర్‌గా విధుల్లో చేరిన నాటి నుండి ఈయన పట్ల కౌన్సిలర్లు విముఖంగా ఉండడం, పట్టణంలో పారిశుధ్యంతో పాటు ఇతర పనుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న ఫిర్యాదులతో డిప్యూటీ సిఎం మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క దృష్టికి ఇటీవల కౌన్సిలర్లు తీసుకుపోవడంతో ఈయనపై వేటు పడినట్లు తెలిసింది.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ



*మధిరరూరల్, అక్టోబర్ 16, ప్రభాతవార్త:*

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సిఫార్సు మేరకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.13,500 చెక్కును మండల పరిధిలోని ఖమ్మంపాడు గ్రామానికి చెందిన మలిశెట్టి సీతమ్మ అనే బాధితురాలికి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మువ్వా వెంకయ్యబాబు, నిడమానూరి వంశీ, షేక్.జహంగీర్, పులిబండ్ల చిట్టిబాబు, జవ్వాజి రాకేష్, మలిశెట్టి నర్సింహారావు పాల్గొన్నారు.

# పార్టీకోసం పనిచేసిన వారికే నామినేటెడ్ పదవులు ఇవ్వాలి

**- కష్టకాలంలో జెండా భుజాన మోసిన వారికి న్యాయం చేయండి**

**- విలేఖరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ నాయకులు**

**పాల్వంచ టౌన్, అక్టోబర్ 16 – ప్రభాతవార్త:**

కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డ కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆవేదన సమావేశం పాల్వంచ ప్రెస్‌క్లబ్‌లో ఎస్టీ సెల్ జిల్లా నాయకులు దేవీలాల్ నాయక్, భట్టు మురళీ నాయక్, కిసాన్ సెల్ అధ్యక్షుడు మెంటం రాము ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్వంచ అంబేద్కర్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఆపద కాలంలో పార్టీ జెండాను భుజాన వేసుకొని ప్రతీ తండా, ప్రతీ గూడెం, ప్రతీ వాడ తిరిగి పార్టీ సిద్దాంతాలను ప్రకటించిన మేనిఫెస్టోలను ప్రజల్లోకి తీసుకెళ్లిన ప్రతీ కార్యకర్తల ఆవేదన సమావేశమని అన్నారు. అదే విధంగా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నియోజకవర్గంలో 40 వేలు సభ్యత్వాలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కంతో కృషి చేశారని అన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను స్థానిక నాయకులుగా చెలామణి అవుతున్న కొంతమంది వలసవాదులు పాత బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించడం బాధాకరమని, దురదృష్టకరమని అన్నారు. పెద్దమ్మగుడి పాలకమండలి చైర్మన్ పదవిని కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన గిరిజనులతోనే భర్తీ చేయాలని, కాంగ్రెస్ అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. అదే విధంగా ఇందిరమ్మ కమిటీల్లో వందశాతం స్థానిక కాంగ్రెస్ నాయకులతో కార్యకర్తలతోనే భర్తీ చేయాలని కోరారు. కొత్తగూడెం మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని గత పది సంవత్సరాలుగా కొత్తగూడెం వారికే కట్టబెడుతున్నారని, ఈసారి పాల్వంచ మండలానికి చెందిన గిరిజనులతోనే భర్తీ చేయాలని కోరారు. ఈ సమావేశంలో గిరి నాయక్, గేణేష్, రాము నాయక్, బాలు నాయక్, దేవరాజ్, బీమా, మాలు, కట్ట సోమయ్య, షఫీ, వెంకి, శ్రీను, సుధాకర్, నాగరాజు, మనోజ్, మంగీలాల్ నాయక్‌లు పాల్గొన్నారు.



# రూ.79 లక్షలతో ఆస్పత్రి ఆధునీకరణకు త్వరలో పనులు ప్రారంభిస్తాం

**- పాల్వంచలో డయాలసిస్ యూనిట్ రావడంతో రోగుల బాధలు తీరుతాయి**

**- విద్య, వైద్యానికి నా మొదటి ప్రాధాన్యత**

**- డయాలసిస్ యూనిట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని**

**పాల్వంచ, అక్టోబర్ 16 – ప్రభాతవార్త:**

పాల్వంచ ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన డయాలసిస్ యూనిట్‌ను కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గంలో 10 బెడ్లతో కొత్తగూడెంలో ఉన్న రోగుల సంఖ్యకు అనుగుణంగా మిషన్లు అందుబాటులో లేకపోవడంతో అత్యవసర డయాలసిస్ రోగులు ఇల్లెందు, భద్రాచలంతో పాటు ఇతర ప్రాంతాలకు వెళ్తూ ఆర్థికంగా ఇబ్బందులకు గురి అవుతుండటంతో పాటు ఇతర ప్రాంతాలకు వెళ్తూ ఆర్థికంగా ఇబ్బందులు గురి అవుతుండటంతో పాటు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. కొందరు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించి పెద్ద మొత్తంలో నష్టపోతున్నారని తన దృష్టికి వచ్చిన వెంటనే వైద్యశాఖ మంత్రి, అధికారులతో మాట్లాడి ప్రతిపాదనలు పంపి రూ.40 లక్షలతో ఇక్కడ యూనిట్ ప్రారంభించామని, యూనిట్ ప్రారంభంతో ఈ ప్రాంత రోగుల బాధలు తీరుతాయని అన్నారు. రూ.79 లక్షలతో ఆస్పత్రి ఆధునీకరణ పనులు కోసం ప్రతిపాదనను పంపగా పరిపాలన అనుమతులు వచ్చాయని త్వరలోనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. విద్య, వైద్యంకు తన మొదటి ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. వివిధ వ్యాధులతో ఆస్పత్రికి వచ్చే రోగులతో వైద్యులు వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సరైన వైద్యం అందించి వారి ప్రాణాలను కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వివేక్, మున్సిపల్ కమిషనర్ ధాకు నాయక్, ఎంపీడీవో విజయ్ భాస్కర్‌రెడ్డి, డీసీహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు, ఇంచార్జి డీఎంహెచ్‌వో సుకృత పాల్గొన్నారు.





# పులసాని కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి పొంగులేటి

**అశ్వాపురం, అక్టోబర్16, ప్రభాతవార్త.**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పులసాని రాంరెడ్డి కుమారుడు మహేష్‌రెడ్డి ఇటీవల మృతిచెందగా, రాష్ట్ర రెవెన్యూ ,గృహనిర్మాణ, పౌరసమాచార శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మృతుని కుటుంబసభ్యులను పరామర్శించి, మృతుని చిత్ర పటానికి నివాళులు అర్పించారు. మంగళవారం పినపాక నియోజకవర్గంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి తిరుగు ప్రయా ణంలో మొండికుంటలో ఆగి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.





# అభివృద్ధి పనులను నాణ్యతతో పూర్తి చేయాలి

**రాష్ట్ర రెవెన్యూ,సమాచార, పౌర సంబందాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**60వ డివిజన్ రామన్నపేట ఎస్సీకాలనీలో సిసి కాలువ**

**నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి**

**ఖమ్మం, అక్టోబర్ 16, ప్రభాతవార్త:**

అభివృద్ధి పనులను నాణ్యతతో, అగ్రిమెంట్ సమయంలోగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ,సమాచార పౌర సంబందాల, గృహ నిర్మాణశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60వడివిజన్ రామన్నపేట ఎస్సీ కాలనీలో ఎస్‌డిఆర్ఎఫ్ నిధులు రూ.25లక్షలతో చేపట్టిన సిసి కాలువ నిర్మాణ పనులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రోడ్డుకు ఇరువైపులా వేస్తున్న రెండు లైన్ల కాలువ నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టి సకాలంలో పూర్తి చేయాలని మంత్రి సూచించారు. మనం చేపట్టే పనులు నాణ్యతతో ఉండాలని, భవిష్యత్తులో ఎటువంటి సమస్యలు ఉండవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, 60వ డివిజన్ కార్పొరేటర్ బద్దె నిరంజన్ కుమార్, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కమిటీలను పారదర్శకంగా ఏర్పాటుచేయాలి

**- సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య**

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 16 :**



ఏడుగురు సభ్యులతో కూడిన ఇందిరమ్మ కమిటీలను పారదర్శకంగా ఏర్పాటుచేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. ఆయన బుధవారం సీపీఎం కార్యాలయంలో ఆర్.శ్రీను ఆధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్లు, ఇతర సంక్షేమ పథకాల కోసం గ్రామాల్లో ప్రభుత్వం నియమించనున్న ఇందిరమ్మ కమిటీలలో ముగ్గురు సభ్యులను రాజకీయాలకు అతీతంగా పారదర్శకంగా నియమించాలన్నారు. పేద కుటుంబాలకు న్యాయం జరిగే విధంగా స్థానిక శాసనసభ్యులు నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి కొడిశాల రాములు, సీనియర్ నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి వర్గసభ్యులు లెనిన్‌బాబు, తోట పద్మ, అల్లే సుధాకర్, బొల్లం రాజు, ఆర్.శ్రీను, గిరిజన సంఘం మండల అధ్యక్షురాలు కోండ్రు గౌరీ సుదర్శన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో సన్న రకాల కొనుగోలు కేంద్రం ప్రారంభం

## ప్రారంభించిన మేయర్ పునుకొల్లు నీరజ

ఖమ్మం కార్పొరేషన్, అక్టోబర్ 16, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ మార్కెటింగ్‌శాఖ, తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో వి.వెంకటాయపాలెం, అల్లీపురం, ఖమ్మం అర్బన్‌మండలం సెంటర్‌లో బుధవారం సన్నరకాల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. నగరంలో 15వ డివిజన్ అల్లీపురం రైతు వేదిక నందు నగర మేయర్ పునుకొల్లు నీరజ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఈ



సీజన్ నుంచే సన్నాలకు మద్దతు ధరకు అదనంగా ఒక్కో క్వింటాకు రూ.500బోనస్ చెల్లిస్తుందన్నారు. సన్నవడ్ల సేకరణకు ప్రత్యేక కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందన్నారు. ఎలాంటి మధ్యవర్తి దళారులు లేకుండా రైతుల బ్యాంకు ఖాతాలో డబ్బులు నేరుగా జమ అవుతుందన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో వ్యవసాయానికి పెద్దపీట వేసినందుకుగాను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వ రరావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ రావూరి కరుణ, ఏడి సంఘం అధ్యక్షులు సెక్రటరీలు, రావూరి సైదుబాబు, ఐతగాని తిరుపతిరావు, నరేష్, సంక్రాంతి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్లూరల్, ఖమ్మం రూరల్



# శ్రీ చైతన్య గ్లోబల్ విస్తా స్కూల్‌లో ఘనంగా వనమహోత్సవ వేడుకలు

## పచ్చదనంపై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలి - నగర మేయర్ పునుకొల్లు నీరజ

ఖమ్మం విద్యావిభాగం, అక్టోబర్ 16, ప్రభాతవార్త:



నగరంలో రుద్రమకోట నందు గల ఆరు ఎకరాల సువిశాల శ్రీ చైతన్య గ్లోబల్ విస్తా స్కూల్‌లో బుధవారం వన మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ వాతావరణ కాలుష్యం కారణంగా అనేక మంది తీవ్ర అనారోగ్యానికి గురి అవుతున్నారని అలా కాకుండా మొక్కలు పెంచడం దానికి ప్రత్యామ్నాయం అని , ప్రతి ఒక్కరు పచ్చదనంపై అవగాహన పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. చైర్మన్ శ్రీధర్ మాట్లాడుతూ మొక్కలు నాటడం అనేది ఒక సామాజిక బాధ్యత అని ఈ కార్యక్రమం అనేది మా విద్యా ప్రణాళికలో ఒక భాగమని వివరించారు. విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీవిద్య మాట్లాడుతూ తమ విద్యా సంస్థలు విద్యతో పాటు అన్ని రంగాల్లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ వారి సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డిజియం చేతన్ మాధుర్, ప్రిన్సిపాల్స్ జయసుధ, టిఎల్‌ఎన్ శర్మ, కోఆర్డినేటర్ లక్ష్మీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు ఛత్రపతి మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ

## మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్‌రాక

ఖమ్మం అక్టోబర్ 16, ప్రభాతవార్త: శ్రీశ్రీశ్రీ ఛత్రపతి మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నేడు గురువారం ఉదయం 11గంటలకు ఖానాపురంలలో జరగనుంది. ఈ కార్యక్రమానికి బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ హాజరవుతున్నట్లు బిజేపి రాష్ట్ర నాయకులు డాక్టర్ శీలం పాపారావు ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక ఖానాపురంలో ఏర్పాటు చేసిన శ్రీశ్రీశ్రీ ఛత్రపతి మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి బిజేపిశ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. మొదటగా ఆయన ఎన్‌టిఆర్ సర్కిల్ నుండి 10గంటలకు అభిమానులతో ఊరేగింపుగా బయలుదేరి ఖానాపురంలో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ చేయనున్నారని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# అభివృద్ధిపనులకు శంకుస్థాపన - మేయర్

ఖమ్మం కార్పొరేషన్, అక్టోబర్ 16, ప్రభాతవార్త:



నగరంలోని 45,49 డివిజన్ మామిళ్లగూడెంనందు నగర పాలక సంస్థ నిధుల నుండి మంజూరైన బీటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమాన్ని బుధవారం నగర మేయర్ పునుకొల్లు నీరజ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ రోడ్డు మామిళ్లగూడెం నుండి బైపాస్ రోడ్డు ఆంజనేయస్వామి దేవాలయం వరకు వెళ్లే వరకు నిర్మాణం ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దుద్దుకూరు వెంకటేశ్వర్లు, బుడిగం శ్రీనివాస్, స్థానిక నాయకులు వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మ్యాథ్స్‌ప్రీమియర్ లీగ్ 2024 పోటీల్లో హార్వెస్ట్ విద్యార్థుల ప్రభంజనం

ఖమ్మం విద్యావిభాగం, అక్టోబర్ 16, ప్రభాతవార్త: మ్యాథ్స్ ప్రీమియర్‌లీగ్ 2024 విద్యా సంవత్సరంలో జాతీయ స్థాయిలో అమెరికన్ మ్యాథ్స్ ఒలంపియాడ్ వారు నిర్వహించిన మ్యాథ్స్ ప్రీమియర్ లీగ్ పోటీలలో హార్వెస్ట్ విద్యార్థులు విజేతలుగా నిలిచినట్లు హార్వెస్ట్ గ్రూప్ విద్యాసంస్థల యాజమాన్యం బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ట్రాన్సిషన్ లాబ్ ప్రోబ్ స్కూల్ వారి ఆధ్వర్యంలో అమెరికన్ మ్యాథ్స్ ఒలంపియాడ్ వారు సెప్టెంబర్ 26,27 తేదిల్లో ఆన్‌లైన్‌లో 9,10,11,12 తరగతుల విద్యార్థినీ, విద్యార్థులకు మ్యాథ్స్ ప్రీమియర్ లీగ్ పోటీలను నిర్వహించడం జరిగిందని దీనిలో దేశ వ్యాప్తంగా 64 టీమ్‌లు పాల్గొనగా ఒక్కొక్క టీంలో 8 మంది విద్యార్థులు పాల్గొనగా, 5 రౌండ్‌లుగా నిర్వహించిన ఈ జాతీయ స్థాయి పోటీలలో తమ పాఠశాల విద్యార్థులు కె.రిషిత్, ఎన్.రిష్యేంద్రమణి, వేద విఖ్యాత్, రియాన్



అరాఫత్, టి.శ్రీజిత్, సాయి అక్షిత్, భువన్, సాయిరాంల ద్వితీయ స్థానంలో నిలవడం గర్వకారణమని హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యా సంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్, ప్రిన్సిపల్ ఆర్.పార్వతిరెడ్డి, ఫౌండేషన్ ఇంచార్జి జి.ఉమా మహేశ్వరరావు, విద్యార్థులను అభినందిస్తూ పోటీ పరీక్షలు ఏదైనా అందులో పాల్గొంటూ తమ ప్రతిభాపాటవాలను మెరుగుపర్చుకోవడం వల్ల విషయ పరిజ్ఞానం పెంపొందుతుందని తద్వారా భవిష్యత్తులో ఉజ్వల భవిష్యత్తుకు దోహదపడుతుందన్నారు.

# యస్‌బిఐటిలో ఘనంగా ఎంబిఏ, ఎంసిఏ ఓరియంటేషన్ ప్రోగ్రాం

ఖమ్మం విద్యావిభాగం, అక్టోబర్ 16, ప్రభాతవార్త: స్థానిక యస్‌బిఐటి అటానమస్ కళాశాలలో ఎంబిఏ, ఎంసిఏ ఓరియంటేషన్ ప్రోగ్రాం జరిగింది. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన అనంతరం కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ ప్రణాళిక బద్ధమైన, నైపుణ్యాభివృద్ధి గల విద్య తోనే సరియైన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అందుకు తగ్గట్టు తమ కళాశాలలో బోధనా పద్ధతులు, శిక్షణా కార్యక్రమాలు అందుబాటులో ఉన్నాయన్నారు. కావున విద్యార్థులందరూ ఈ అవకాశాలను వినియోగించుకుని జీవితంలో ఉన్నతస్థాయికి ఎదగాలని ఈ సందర్భంగా కృష్ణ ఆకాంక్షించారు. ఎంబిఏ విద్య ద్వారా విద్యార్థులు వ్యాపారవేత్తలుగా ఎదగాలని తద్వారా దేశ ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలని ఉద్బోధించారు. ఈ సంవత్సరం పున: ప్రారంభించిన ఎంసిఏ కోర్సులో అధిక సంఖ్యలో విద్యార్థులు చేరటం సంతోషదాయకమని వారికి సాఫ్ట్‌వేర్ రంగంలో ఉజ్వల భవిష్యత్తు ఉందని కోర్సు పూర్తయ్యేలోగా క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ అందించి వారి బంగారు భవిష్యత్తుకు తోడ్పడుతున్నామన్నారు. కళాశాల



ప్రిన్సిపల్ డా.జి.రాజ్‌కుమార్ మాట్లాడుతూ తమ కళాశాలలో ఎంబిఏ, ఎంసిఏ కోర్సులకు సంబంధించిన సీనియర్ అధ్యాపకులు ఉన్నారని ఉత్తమ ల్యాబ్ ఫెసిలిటీస్ అందుబాటులో ఉన్నాయని వాటిని వినియోగించుకుని విద్యార్థులు తమ ఉత్తమ భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా.జి.ధాత్రి, అకడమిక్ డైరెక్టర్స్ జి.ప్రవీణ్‌కుమార్, గంధం శ్రీనివాసరావు, డా.ఎ.వి.వి.శివప్రసాద్, డా.యన్.శ్రీనివాసరావు, డా.జె.రవీంద్రబాబు, హెచ్‌ఒడిలు డా.పి.రామకృష్ణ, డా.కె.అమిత్‌బిందాజ్, ఎస్.నాగమణి, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# యూనిక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఆఫీసు ప్రారంభం

## ముఖ్య అతిథిగా డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్

ఖమ్మం కార్పొరేషన్, అక్టోబర్ 16, ప్రభాతవార్త:



నగరంలో ఆర్‌టిఏ ఆఫీస్ రోడ్డు నుండి కొత్త మున్సిపాలిటీ రోడ్డు వద్ద యూనిక్ ఫైనాన్స్ సర్వీసెస్ యూజ్డ్ కార్స్ అండ్ కమర్షియల్ వెహికల్స్ ఆల్ టైప్స్ ఆఫ్‌లోన్స్ ఆఫీ సును నూతనంగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ కార్యాలయాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ నూతన వాహనాలకు, ఇతర వాహనాలకు ఫైనాన్స్ సౌకర్యం కల్పించాలని సూచించారు. కార్యాలయ నిర్వాహకులు మాట్లాడుతూ అన్ని రకాల వాహనాలకు తక్కువ వడ్డీకే ఫైనాన్స్ సౌకర్యం కల్పించబడుతుందని తాకట్టులో ఉన్న వాటిని విడిపించి ఫైనాన్స్ సౌకర్యం కల్పించగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎస్.కె.పతే మహమ్మద్, అంబటిపూడి సత్యం, రాయల ఉపేందర్, సింగం వెంకన్న, పుచ్చకాయల వంశీ, తుపాకుల రమేష్, మారిశెట్టి కృష్ణవంశీ, యశ్వంత్ పాల్గొన్నారు.




## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల కమిటీలు ఎంపిక

అశ్వాపురం,అక్టోబర్16,ప్రభాతవార్త.



రాష్ట్ర రెవెన్యూ,గృహనిర్మాణ,పౌరసమాచార శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచనల మేరకు,పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాలతో మండలంలోని 24గ్రామ పంచాయతీలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల కమిటీలు ఎంపిక చేసినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెలాఖరు వరకు అర్హులను ఎంపికచేసి ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు.

## బొల్లోజు రామయ్య మృతిపట్ల సంతాపం

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 16 :



సీపీఐ రాష్ట్రకార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి సోదరుడు బొల్లోజు రామయ్య మృతిపట్ల రాజకీయపార్టీల నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. సీపీఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కే.షాబీర్‌పాషా బుధవారం రామయ్య మృతదేహాన్ని సందర్శించి ఎర్రజెండా కప్పి, పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.లక్ష్మీనారాయణ, సీపీఐ మండల, పట్టణ కార్యదర్శులు జంగం మోహన్‌రావు, దుర్గ్యాల సుధాకర్, కామిశెట్టి రామారావు, యదారి రమేష్, గడ్డం వెంకటేశ్వర్లు, తోట రమేష్, జక్కుల రాజబాబు, కొత్తపల్లి సీతారాములు, బొలగాని సమ్మక్క, నిర్మల, ప్రమీల, బాడిశ సతీష్, భీమరాజుకృష్ణ, వీరమల్లు, లింగస్వామి, నోముల రవి తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 16 :



మణుగూరు మండలం పీకే-1 సెంటర్ ఏరియాలో శ్రీశ్రీశ్రీ కనకదుర్గమ్మ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా బుధవారం ఉత్సవకమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. స్థానిక గ్రామాల ప్రజలు అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో వేల సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. ఉత్సవకమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు.

## రాష్ట్ర స్థాయిలో సిల్వర్ మెడలు సాధించిన రామిల్ల అనయ

కాటారం, అక్టోబర్ 16, ప్రభాతవార్త

ఈ నెల 15, 16 తారీకు రోజుల్లో హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన ఎస్‌ఎఫ్‌ఏ స్పోర్ట్స్ ఫర్ ఆల్ చాంపియన్ షిప్‌ల భాగంగా ఆర్చరీ విభాగంలో యు-10 కాంపౌండ్ విభాగంలో రామిళ్ల అనయ తండ్రి రాజశేఖర్ రాష్ట్ర స్థాయిలో సిల్వర్ మెడల్ సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కోచ్ డి.శ్రీనివాస్ అభినందనలు తెలిపారు.

## 20మందికి నియామక పత్రాలు

నెల్లికుదురు,అక్టోబర్ 16,ప్రభాతవార్త



ఇటీవల డిఎస్సీ 2024లో ఎంపికై మండలానికి కేటాయించబడిన 20మంది ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులకు నియామక పత్రాలు అందచేసినట్లు ఎంఈఓ రాందాస్ తెలిపారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ...నియామక పత్రాలు అందించిన వారిలో 18మంది ఎస్‌జిటిలతోపాటు 02 స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులకు నియామకపత్రాలను మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో అందచేశామని,వారు అయా కాంప్లెక్సు ఎచ్ఎంలకు రిపోర్టుచేసి,కేటాయించిన పాఠశాలల్లో విధుల్లో చేరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్సి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నర్సింహులపేట : ప్రవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని స్థానిక ఎంఈఓ రామ్మోహన్‌రావు అన్నారు.బుధవారం ఈ మేరకు మండల విద్యా వనరుల కేంద్రంలో ఇటీవల డిఎస్సీలో ఎంపికైన 11మంది నూతన అధ్యాపకులకు నియామక పత్రాలు అందచేశారు.ఈ కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలోని సిఎం కప్ టార్చు ర్యాలీ

నెల్లికుదురు,అక్టోబర్ 16,ప్రభాతవార్త




యువత క్రీడల్లో రాణించాలని,యువత చెడు వ్యసనాల బారినపడకుండా క్రీడలవైపు మొగ్గుచూపాలని స్థానిక ఎస్సై చిర్ర రమేష్‌కుమార్ యువతకు పిలుపునిచ్చారు.బుధవారం సిఎం కప్..2024 టార్చు ర్యాలీ జిల్లా కేంద్రం నుండి నెల్లికుదురు మీదుగా వెళ్తున్న క్రమంలో స్థానిక ఎస్సై రమేష్ గ్రామ పొలిమెరల్లో ఘనంగా స్వాగతం పలికి,క్రీడా జ్యోతిని వెలిగించి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు, యువకులు,వివిధ పాఠశాలల,కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గడ్డిమందు తాగి యువకుడు మృతి

ఇనుగుర్తి,అక్టోబర్ 16,ప్రభాతవార్త



గడ్డిమందు తాగి మండల కేంద్రానికి చెందిన ఓ యువకుడు మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది.కేసముద్రం ఎస్సై మురళీధర్‌రాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి..మండల కేంద్రానికి చెందిన కాడబోయిన శ్రీను రెండవ కుమారుడు కాడబోయిన కుమార్ (24) గత కొద్ది రోజులుగా తనకు ద్విచక్ర వాహనం కొనివ్వమని అడుగుతుంటే ద్విచక్ర వాహనం కొనివ్వడం లేదని మనస్థాపానికి గురై ఊరు చివరనున్న స్మశాన వాటిక వద్ద సోమవారం గడ్డిమందు తాగాగని తన అన్నకు సమాచారం అందివ్వడంతో కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకుని మందుతాగిన అతన్ని చికిత్స నిమిత్తం మహబూబాద్‌లోని ఓ ప్రవేట్ అస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందినట్లు మృతుని తండ్రి శ్రీను ఇచ్చిన పిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## సభ్యత్వ నమోదులో ఆదర్శంగా నిలపాలి

నర్సింహులపేట,అక్టోబర్ 16, ప్రభాతవార్త

బిజేపి పార్టీ సభ్యత్వ నమోదులో డోర్నకల్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా నిలుపాలని మాజీ జడ్పిటీసి భూక్య సంగీత అన్నారు.బుధవారం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ...రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు పార్టీ కార్యకర్తలు గ్రామగ్రామాలకు వెళ్ళి పార్టీ ప్రవేశపెడ్తున్న సంక్షేమ పథకాలకు,మోడి చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వాసు,భరత్ తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్య లేకుండా చూడాలి

నర్సింహులపేట,అక్టోబర్ 16, ప్రభాతవార్త




గ్రామాల్లో త్రాగునీటి సమస్య లేకుండా ఎప్పటికప్పుడు సిబ్బంది పర్యవేక్షించాలని ఎంపిడిఓ మాధవి అన్నారు.బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో మిషన్‌బగీరథ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్‌మెన్లు శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిదిగా హాజరై మాట్లాడుతూ....మిషన్‌బగీరథకు సంబందించి నీటి సరఫరాపై మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన గ్రామ పంచాతీలనుండి ఇద్దరిచొప్పున అవగాహణ కలిగించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపివో కిన్నెర యాకయ్య,ఏఈ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## కష్టంలో ఉన్నవారిని ఆదుకుంటా : ప్రభుత్వ విప్



నర్సింహులపేట,అక్టోబర్ 16, ప్రభాతవార్త

డోర్నకల్ నియోజకవర్గంలోని కార్యకర్తల కష్టసుఖాల్లో ఆదుకుంటామని స్థానిక ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ డా.రామచంద్రునాయక్ అన్నారు. బుధవారం మండలంలోని పెద్దనాగారం గ్రామంలో ఇటీవల మృతి చెందిన రఘు,సోమనర్సయ్య,సుదర్శన్‌బాబు కుటుంబాలను పరమార్శి ంచి ప్రగాఢ సానుభూతి తెలిపి,వారి కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ నాయకులు చేరు రామకృష్ణ, బొబ్బ పోమిరెడ్డి,సీతరాం నాయక్,నరేష్ పాల్గొన్నారు.

## యూట్యూబ్ చానల్‌పై కేసు నమోదు చేయాలి

తొర్రూరు,అక్టోబర్ 16, ప్రభాతవార్త



తీన్మార్ మల్లన్న యూట్యూబ్ చానల్‌పై కేసు నమోదు చేయాలని తొర్రూరు మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు కొమ్ము దేవేందర్ డిమాండ్ చేశారు.బుధవారం ఈ మేరకు తొర్రూరు ఎస్సై ఉపేందర్‌కు స్థానిక పోలీస్‌స్టేషన్లో పలువురు మున్నూరు కాపులతో కలిసి పిర్యాదు చేశారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ...మున్నూరుకాపుల అస్తిత్వం తీన్మార్ మల్లన్న తల్వార్ టివి అనే పేరుతో ఉన్న యూట్యూబ్ చానల్‌లో కొప్పు రాములు తాత వేషంలో ఉండి పరుష పదజాలంతో మున్నూరుకాపుల మనోభావాలు దెబ్బతినేలా వాఖ్యలు చేసిన నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలన్నారు.మున్నురుకాపులు వలస వాదులని, మోసగాల్లని దూషిస్తూ యుట్యూబ్‌లో అప్‌లోడ్ చేసిన వీడియో ద్వార మాట్లాడిన నిర్వాహకునిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. మున్నూరుకాపుల ఐఖ్యమత్యాన్ని చూసి ఓర్వలేక ఈలాంటి చౌకబారు విమర్శలు చేయడం తగదన్నారు.రిజర్వేషన్ల సాధించే క్రమంలో చిల్లర రాజకీయాలు చేసె వారికి ముకుమ్మడిగా మున్నూరుకాపులు బుద్దిచెప్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో భాస్కర్,శ్రీకాంత్,జలగం శివ,సునీల్,శేఖర్,గోపి,సంతోష్,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ తల్వార్ టివి యూట్యూబ్ చానెల్‌పై చర్యలు తీసుకోవాలి

*మహబూబాబాద్,అక్టోబర్16,ప్రభాతవార్త:*



మున్నూరుకాపుల అస్థిత్వంపై తీన్మార్ తల్వార్ టివి అనే పేరుతో ఉన్న యూట్యూబ్ చానెల్‌లో కొప్పు రాములు తాత వేషంలో ఉండి పరుషపదజాలంతో మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేస్తున్నారని వెంటనే అతనితో పాటు చానెల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని మున్నూరుకాపు సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి మద్దెల రమేష్ డిమాండ్ చేశారు. బుధవారం సంఘం నాయకులతో కలసి పోలీస్ స్టేషన్‌లో సిఐకి పిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మున్నూరుకాపులు వలసవాదులు, మోసగాళ్లని దూషిస్తూ యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేస్తున్నారని మున్నూరుకాపుల ఐకమత్యాన్ని చూసి ఓర్వలేని కొందరు ఇలాంటి చౌకబారు వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. బిసిలపై ఎన్ని కుట్రలు చేసినా రాబోయే బిసి రాజ్యాన్ని ఎవరు ఆపలేరన్నారు. ఇట్టి సంఘటన వెనుక ఎంతటి వారున్నా వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిట్టల శ్రీకాంత్, సుధాకర్, చంద్రశేఖర్, మార్నేని కిరణ్‌కుమార్, శ్రీనివాస్, సతీష్, ఉపేందర్, వెంకన్న, రామరాజు, ప్రవీణ్, శ్రీధర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు అండగా ఉండాలి

**-ఫౌండర్ డాక్టర్ భూక్య లాల్‌సింగ్**

*మరిపెడ,అక్టోబర్16,ప్రభాతవార్త:*



వరద ముంపునకు గురైన బాధితులను ఆదుకోవడానికి మానవత్వంతో సేవ చేయాలని బడావో బంజారా బడావా బంజార ట్రస్ట్ ఫౌండర్ డాక్టర్ భూక్య లజారస్ లాల్‌సింగ్ అన్నారు. బుధవారం సీతారాంపురం తండాలో వరధ బాధితులకు బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ ప్రాంతంతో గత 25ఏళ్లుగా సంబంధాలు ఉన్నాయని అన్నారు. ఆలస్యమైన ఈ ప్రాంత వాసులను కలసి వారికి ఎంతోకొంత సహాయం చేయాలనే తలంపుతో తండాకు రావడం జరిగిందన్నారు. వరధ తాకిడికి భయపడిన వారు ఇంకా భయం గుప్పెట్లో నుండి బయటకు రాలేకపోతున్నారని అందరూ ధైర్యంగా ఉంటూ అన్నింటిని ఎదుర్కొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో గుగులోతు లక్ష్మిలక్‌పతి, లచ్చన్న, ఆనంద్, ప్రేమ్‌సాగర్‌సింగ్, సోలోమెన్, రామాచారి, మన్సూర్‌నాయక్, బాలరాజు, సందీప్, సుధాకర్, శంకర్, కిరణ్, సంగీత, రాజ్‌కుమార్, శ్రీనివాస్, ఉపేందర్ తండావాసులు ఉన్నారు.

## వ్యాది నిరోదక టీకాలు అందజేయాలి



*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,అక్టోబర్16,ప్రభాతవార్త:*

వ్యాది నిరోదక టీకాలును తప్పనిసరిగా ఇవ్వాలని సబ్‌యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్ అన్నారు. బుధవారం హన్మంతునిగడ్డ వద్ద ఏర్పాటు చేసిన వ్యాది నిరోదక టీకా కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఆమ్ సెంటర్‌కు వచ్చే వారి వ్యాదులను పరిశీలించి సంబందిత మందులను అందజేయాలన్నారు. అదేవిధంగా దీర్ఘకాలిక వ్యాదులైన షుగర్, బిపి, టిబి, లెప్రసి వ్యాదులకు కూడా మందులు ఇవ్వాలని అన్నారు. డ్రైడేను పరిశీలించి తిమోపాస్ బ్లీచింగ్ చల్లాలని అన్నారు. గోపాలపురం అంగన్వాడి సెంటర్ నందు పిల్లలను పరిశీలించి వారు రక్తహీనతకు గురికాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ రవీందర్, ఎంఎల్‌హెచ్‌పి దీపిక, ఏఎన్‌ఎం ఉమారాణి, అరుణ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓబి కార్మికులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా బోనస్ ఇవ్వాలి

### కేటీసీలో ఎల్ఎస్ఎన్ కంపెనీ కాంట్రాక్ట్ కార్మికులపై నిర్లక్ష్యం

### కోయగూడెం ఓసీలో జేపీసీ నాయకులు



*టేకులపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 16:*

టేకులపల్లి మండలంలోని కోయగూడెం ఉపరితల గనిలో పనిచేస్తున్న ఎల్ఎస్ఎన్ ఓబీ కార్మికులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా ఐదువేలు బోనస్ చెల్లించాలని రాజకీయ, కార్మిక ప్రజాసంఘాల జేపీసీ కన్వీనర్ లక్కినేని సురేందర్‌రావు, భూక్య దళ్‌సింగ్‌నాయక్, డీ ప్రసాద్, ధర్మపురి వీరబ్రహ్మాచారి, హర్ష అన్నారు. టేకులపల్లి మండలంలోని కోయగూడెం ఓసీలోని ఎల్ఎస్ఎన్ ఓబీ కంపెనీ ఆవరణలో బుధవారం కాంట్రాక్ట్ కార్మికులతో మాట్లాడారు..కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించలేదని, ఎల్ఎస్ఎన్ కంపెనీని బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని డిమాండ్ చేశారు. ఎల్ఎస్ఎన్ కంపెనీ సుమారు 350మంది కార్మికులకు గాను 160 మందికి మాత్రమే బోనస్‌లు ఇచ్చి మిగతా వారికి ఇవ్వకపోవడంలో అంతర్యమేమిటో తెలపాలని ప్రశ్నించారు. రెండు సంవత్సరాలుగా రెగ్యులర్ కార్మికులకు బోనస్ పడలేదని వాపోయారు.రాష్ట్ర మొత్తం బోనస్ పడిన ఇక్కడ పోరాటాలు జేపీసీ పోరాటం చేస్తే పడిందని విమర్శించారు. ఎల్ఎస్ఎన్ కంపెనీలో కార్మికుల జీవితాలతో ఆడుకుంటుందని, వారిని మానసిక వేదనకు గురి చేస్తుందని అన్నారు. ఇప్పటికైనా 100 మస్టర్లు ఉన్న ప్రతి కార్మికుడికి బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. అనేక రకాల సమస్యల చిట్టా ఎల్ఎస్ఎన్ కంపెనీపై ఉందని అన్నారు. అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు గౌని నాగేశ్వరరావు, యాకుబ్ షావలి, రాంసింగ్, యూనియన్ నాయకులు పాయం వెంకన్న, జర్పుల సుందర్ కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

## మత్స్య సహకార సంఘంలో అవకతవకలు లేవు

### సోసైటి అధ్యక్షుడు చీమల రామయ్య



*టేకులపల్లి, ప్రభాతవార్త,అక్టోబర్ 16:*

టేకులపల్లి మండలంలోని గిరిజన మత్స్య సహకార సంఘం బేతంపూడి (రోళ్ళపాడు) సంఘంలో ఎటువంటి అవకతవకలు జరగలేదని అధ్యక్షుడు చీమల రామయ్య అన్నారు. టేకులపల్లి మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.. గిరిజన మత్స్య సహకార సంఘం బేతంపూడి సంఘంలో నూతనంగా 17 మందిని తీసుకున్నామని వీరు అర్హత పొంది సభ్యత్వం కల్పించామన్నారు. ఇందులో ఉన్న కొడెం బాలకృష్ణ అనే సభ్యుడు మొదటి నుంచి సంఘంలో వివాదలు చేస్తూ వచ్చాడన్నారు. ఈ క్రమంలో సంఘం తీర్మాణం ప్రకారం బాలకృష్ణ తాత్కలికంగా చర్యలు తీసుకోవాలని నిర్ణయించినట్లు తెలిపారు.గిరిజన మత్స్య సహకార బేతంపూడి సంఘంలో ఎటువంటి తప్పులు చేసిన సంఘం తప్పుకోవడానికి సిద్దమన్నారు. బాలకృష్ణ తప్పుడు ఆరోపణలు మానుకోవాలని, ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు చీమల బాబు, డైరెక్టర్ సుదీర్, సోసైటి సభ్యులు భూక్య భద్రు, చీమల పాపారావు, శివకృష్ణ, ఈసం వీరబాబు,చీమల భద్రయ్య పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు

*కామేపల్లి, అక్టోబర్ 16, ప్రభాతవార్త*



కామేపల్లి మండలం తాళ్ళగూడెం గ్రామానికి చెందిన పుచ్చకాయల గణేష్ వివాహ వేడుకకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గింజల నరసింహారెడ్డి, మాజీ ఎంపిటిసి నల్లమోతు లక్ష్మయ్య, అంగడాల నరేష్‌లు బుధవారం హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి


## ఓటర్ల జాబితాపై రాజకీయ పక్షాలతో సమావేశం



*ఇల్లెందు, అక్టోబర్ 16 ప్రభాతవార్త*

ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ 2025 సంవత్సరానికి సంబంధించి పలు రాజకీయ పక్షాల నాయకులతో బుధవారం తహశీల్దార్ అధ్యక్షతన ఆయన కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తహశీల్దార్ కోట రవికుమార్ మాట్లాడారు. ఫోటో తప్పు పడ్డా, పేర్లలో అచ్చు తప్పులున్నా సరిచేసుకోవడానికి, 18సంవత్సరాలు నిండిన యువత కొత్త ఓటర్లు నమోదు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఇతర ప్రాంతాలకు బదిలిపై వెళ్లిన వారు తమ ఊరు, పోలింగ్ స్టేషన్‌ను మార్చుకోవచ్చున్నారు. ఓటరు జాబితాపై నాయకుల సూచనలు, అభ్యంతరాలను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో నాయకులు సుదర్శన్ కోరి, వెంకన్న, రెవెన్యూ అధికారులు కిషోర్, కామేశ్వరరావు, రాజు తదితరులున్నారు.

## అక్రమంగా మట్టి తరలిస్తున్న జేసీబీ,4 ట్రాక్టర్ల పట్టివేత



*టేకులపల్లి,ప్రభాతవార్త, అక్టోబర్ 16:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండంలోని ఆంజనేయనపాలెం సమీపంలో అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్న జేసీబీ, టాక్రర్లను బుధవారం పట్టుకున్నారు. టేకులపల్లి ఎస్ఐ పోగుల సురేష్ తెలిపిన వివరాల ప్రకారం.... టేకులపల్లి మండలంలోని ఆంజనేయపాలెం సమీపంలో అనుమతులు లేకుండా 1 జేసీబీ, 4 ట్రాక్టర్లు మట్టిని తోడుతున్నారు. ఈక్రమంలో వాటిని టేకులపల్లి పోలిసులు, ఆర్ఐ రత్తయ్య పటుకున్నరని తెలిపారు. అక్రమంగా మట్టిని ఎవరైనా రవాణా చేసినట్లయితే వారిపై కఠన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ పీ సురేష్ అన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థికసాయం

*నాగార్జునసాగర్ 16 ప్రభాతవార్త*

నిరుపేద కుటుంబానికి చెందిన గత సంవత్సరం నుండి పక్షవాతం (అనారోగ్యంతో) మంచాన పడిన నందికొండ మున్సిపాలిటీ 6వ వార్డుకు చెందిన దొంతాల కృష్ణ కిషోర్‌కు బుధవారం వి.బి.ఎన్ సంస్థ వ్యవస్థాపకులలో ఒకరైన నినన్ ఆధ్వర్యంలో రూ.5000 తక్షణ సహాయం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా గత కరోనా కాలం నుండి విద్యా వైద్య పరంగా ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారికి తమ సంస్థ ద్వారా ఎంతో కొంత ఆర్థికంగా సహాయపడుతూ సేవా కార్యక్రమాలు చేస్తున్నామని ఇందులో భాగంగా బుధవారం నందికొండ 6వ వార్డుకు చెందిన కృష్ణ కిషోర్‌కు ఆర్థిక స్తోమత ఇబ్బందికరంగా ఉండి వైద్యం చేయించుకొనుటకు ఇబ్బంది పడుతూ ఉన్నట్లు తెలుసుకోని తమ వంతుగా తక్షణ సహాయం కింద 5000 రూపాయలు ఇవ్వడం జరిగిందని అదేవిధంగా ఇంకా దాతలు ఎవరైనా ముందుకు వచ్చి వారి ఆరోగ్యం కుదుట పడుటకు ఆర్థికంగా సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సైదెందర్ (చిట్టి), రామకృష్ణ, భాస్కర్, శివ పాల్గొన్నారు.

## బిజేపి సభ్యత్వ నమోదును చేపట్టండి



నేలకొండపల్లి, అక్టోబర్ 16 (ప్రభాతవార్త):
బిజేపి పార్టీ సభ్యత్వ నమోదును విస్తృతంగా చేపట్టాలని బిజేపి కిసాన్‌మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు, తెలంగాణ రాష్ట్ర బిజేపి సభ్యత్వ సహ కన్వీనర్ గోలి మధుసూదన్‌రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. బుధవారం నేలకొండపల్లి మండలం లోని వివిధ గ్రామాలలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా బిజేపి పార్టీ సమీక్షా సమావేశాలను ఆయన నిర్వహించారు. బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రాల ఇంచార్జ్‌లను ఆయన స్వయంగా కల్సి సభ్యత్వ నమోదును సమీక్షించారు. ఈ సందర్భంగా గోలి మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి బూత్ పరిధిలో 200 మంది సభ్యులతో రాష్ట్ర పార్టీ ఇచ్చిన ఫార్మెట్‌లో పూర్తి చేసి ఈ నెల 20వ తేదీ లోపుగా పంపాలని ఆయన చెప్పారు. రాష్ట్ర కాంగ్రేస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్, జిల్లా కార్యవర్గ సభ్యుడు కోటి హనుమంతరావు, నేలకొండపల్లి మండల బిజేపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, మండల ప్రధాన కార్యదర్శి సూరేపల్లి జ్ఞానరత్నం, నాయకులు గోవిందరావు, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు ఎటువంటి అసౌకర్యాలు కల్గించవద్దు
## -డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ వి.సుబ్బారావు వెల్లడి



నేలకొండపల్లి, అక్టోబర్ 16 (ప్రభాతవార్త):
ప్రభుత్వ హాస్పిటల్‌కు వచ్చే రోగులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన వైద్య సేవలను అందించాలని జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వరికూటి సుబ్బారావు వెల్లడించారు. బుధవారం నేలకొండపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆయన ఆకస్మికంగా సందర్ శించారు. హాస్పిటల్ రికార్డులను, ఓపి సేవలను, ఫార్మసీ, ల్యాబ్‌ను ఆయన తనిఖీ చేసారు. ఈ సందర్భంగా డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ వరికూటి సుబ్బారావు మాట్లాడుతూ వైద్యులకు, సిబ్బందికి పలు సూచనలు చేసారు. వాక్సినేషన్ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. గర్భిణీస్త్రీలకు, చిన్నపిల్లలకు నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం వ్యాక్సినేషన్ వేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కే.రాజేష్, స్థానిక పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ రచ్చ శ్రావణ్‌కుమార్, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ ఎండి నన, హెచ్‌ఇవో బి.వీరన్న, ల్యాబ్ టెక్నీషియన్ ఈగా అనిల్‌కుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సొంత వాహనంలో ఆసుపత్రికి తరలించి ఆర్థికసాయం చేసిన గౌటే లక్ష్మణ్

రాజాపేట, అక్టోబర్ 16 (ప్రభాతవార్త):
రాజాపేటకు చెందిన వ్యక్తి మంగళవారం రాత్రి అస్వస్థతకు గురికాగా వెంటనే స్పందించిన గౌటే లక్ష్మణ్ తన సొంత వాహనంలో ఆసుపత్రికి తరలించడమే కాకుండా ఆర్థిక సాయం చేశారు. మెరుగు శ్రీను తీవ్ర అస్వస్థతకు గురి కాగా గౌటే లక్ష్మణ్ సంఘటన స్థలానికి చేరుకొని తన సొంత వాహనంలో తరలిస్తుండగా మార్గమధ్యంలో పొట్టిమర్రి వద్ద ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు ఫోన్‌చేసి ఈ విషయం తెలుపడంతో అంబులెన్స్‌ను పంపించారు. అంబులెన్స్‌లో శ్రీనును తరలించి నాలుగు వేల రూపాయలను గౌటే లక్ష్మణ్ అందించారు. ఈ కార్యక్రమంలో మాడిశెట్టి సురేష్, సత్యనారాయణ, చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ దంపతులు, బల్ల నారాయణ, కోయ కనకయ్య, అరుణ్, వంశీ, రాజు తదితరులు పాల్గొన్నారు. ఆపదలో ఉన్న వారి వెంట ఉండి వాహనంలో ఆసుపత్రికి తరలించడమే కాకుండా ఆర్థిక సాయం చేసిన గౌటే లక్ష్మణ్‌ను పలువురు అభినందించారు.

## ఉపాధ్యాయులకు నియామక పత్రాలు అందజేత



దమ్మపేట, అక్టోబర్ 16 (ప్రభాతవార్త):
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే ప్రకటించి డిఎస్సీ ఫలితాలలో మండలానికి కొత్తగా వచ్చిన ఉపాధ్యాయులకు ఎంఇఓ కీసరి లక్ష్మి బుధవారం నియామక పత్రాలు అందజేశారు. మండల విద్యావనరుల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, డిఇఓ ఆదేశాల మేరకు కొత్తగా 36 మంది నూతన ఉపాధ్యాయులను జాయిన్ చేసుకున్నట్లు ఎంఇఓ తెలిపారు. కత్తగా వచ్చిన వారిలో 28 మంది ఎస్‌జిటి ఉపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ బయాలజీ 3, సోషల్ 4, ప్రత్యేక విద్య ఉపాధ్యాయులు ఒకరు ఉన్నారని ఇంకా 31 ఖాళీల ఉన్నట్లు తెలిపారు.


## డ్రైనేజీ పనులు పరిశీలించిన బిఆర్‌ఎస్ నాయకులు





అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 16 (ప్రభాతవార్త):
మండల కేంద్రం అశ్వారావుపేటలో జరుగుతున్న సెంట్రల్ లైటింగ్, డ్రైనేజీ పనులను బిఆర్‌ఎస్ నాయకులు బుధవారం పరిశీలించారు. పట్ట ణం లో కట్టిన డ్రైనేజీ మంగళవారం కురిసిన వర్షానికి దాదాపు 20 మీటర్ల మేర కూలిపోవడంతో ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. మాజీ ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు చొరవతో తెలంగాణ మొదటి సిఎం కెసిఆర్ సహకారంతో రూ.23కోట్లతో సెంట్రల్ లైటింగ్ పనులు ప్రారంభించడం జరిగిందని కాని ప్రభుత్వం మారాక స్వలాభం కోసం గత ప్రభుత్వంలో వేసిన టెండర్లను మార్చేసి కమీషన్ల కోసం కాంట్రాక్టర్‌ని మార్చేసి నాణ్యత లేకుండా పనులు చేస్తున్నారని దానికి నిదర్శనమే నిన్న డ్రైనేజీ కూలిపోవడం అని అన్నారు. నాసిరకంగా జరుగుతున్న పనులను అధికారులు పర్యవేక్షించి నాణ్యత లోపాలు లేకుండా చూడాలని అన్నారు. ఎఇ, డిఇ స్థాయి అధికారులు పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో యుఎస్ ప్రకాషరావు, సత్యవరపు సంపూర్ణ, బజారయ్య తదితరులు ఉన్నారు.

## వైభవంగా శోభాయాత్ర
## ఆకట్టుకున్న విచిత్ర వేషధారణలు



అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 16 (ప్రభాతవార్త):
గత 13 రోజులుగా జరుగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు బుధవారంతో ముగిసాయి. స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో 49వ శరన్నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని ఏర్పాటు చేసిన అమ్మవారి నిమజ్జన మహోత్సవాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. అమ్మవారి ఊరేగింపు పురస్కరించుకొని వివిధ రకాల వేషధారణలతో, కోలాట నృత్యాలతో, డప్పు వాయిద్యాలతో, మేళ తాళాలు, మంగళవాయిద్యాలతో, తీన్మార్ డ్యాన్సులతో, బాణసంచా కాల్చుతూ కోలాహలంగా పట్టణ పురవీధుల్లో శోభాయాత్ర నిర్వహించారు. యువత నృత్యాలతో అలరించారు. అనంతరం అమ్మవారిని అంకమ్మచెరువు వద్ద నిమజ్జన వేడుకను కన్నులపండువగా నిర్వహించారు. పలువురు భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## నిర్మాణదశలో సత్యనారాయణ స్వామి దేవాలయం



దమ్మపేట రూరల్ ,అక్టోబర్ 16 (ప్రభాతవార్త :
స్థానిక మండల పరిధిలోని ముష్టిబండ దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయానికి దక్షిణ దిక్కుగా ఉన్న ఎత్తైన కొండ ప్రదేశంపై భక్తుల సౌకర్యార్థం శ్రీ సత్యనారాయణ స్వామి వారి ఆలయాన్ని నిర్మించనున్నట్లు ఆలయ నిర్వాహక కమిటీ సభ్యులు బుధవారం తెలిపారు. ఇప్పటికే ఎంతో ప్రసిద్ధి గాంచిన స్వయంభూ దుర్గామల్లేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ప్రతి నిత్యం పూజలు జరుగుచూ భక్తులరద్దీ రోజు రోజుకు పెరుగుతుంది. ఈ ఆలయ ప్రాంగణం నకు అతి కొద్ది సమీపంలో శ్రీ రంగనాథ ఆశ్రమం కూడా ఉంది. దానిలో ప్రతి గురువారం సాయిబాబా భక్తులు భజనలు చేస్తూ , అనాథలకు అన్నదానం చేస్తున్నారు. అదే విధంగా ఈ ప్రాంగణంలో శ్రీ రమాసహిత సత్యనారాయణ స్వామి వారి దేవాలయం నిర్మించాలనే ఆలోచనతో కమిటీ ముందడుగు వేసింది. ఇప్పటికే దాదాపుగా స్లాబు స్థాయికి చేరుకున్నట్లు కమిటీ పేర్కొంది. పూర్తయిన తర్వాత ధ్వజ స్థంభ ప్రతిష్ట, గణపతి, సరస్వతి అమ్మవార్లను ప్రతిష్ట చేయనున్నట్లు కమిటీ సభ్యులు పేర్కొన్నారు. మొత్తం పూర్తయిన తర్వాత హరిహరులను ఒకే దేవాలయ ప్రాంగణంలో దర్శించుకునే సదావకాశం భక్తులకు ఉంటుందని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. దాతలు ఎవరైనా ఉంటే కమిటీ సభ్యులను సంప్రదించాలని కోరారు.

## అక్రిడేషన్‌తో సంబంధం లేకుండా ఇండ్ల స్థలాలను మంజూరు చేయాలి

దమ్మపేట రూరల్ ,అక్టోబర్ 16 (ప్రభాతవార్త :



ప్రభుత్వం చేత మంజూరు కాబడుతున్న గృహలక్ష్మీ పథకం, మొదటి విడత ద్వారా జర్నలిస్టులుగా పనిచేస్తున్న మండలంలోని విలేకరులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని దమ్మపేట తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం వినతి పత్రం అందించారు. ఈ మేరకు విలేకరులు మాట్లాడుతూ సీనియర్లు, జూనియర్లు అనే భేదాభిప్రాయాలు లేకుండా, అక్రిడేషన్ ఉందా లేదా..? అనే తేడా లేకుండా పనిచేసే ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ద్వారా మంజూరు చేసే నివాసాలను అందించాలని కోరుతున్నారు. కార్యక్రమంలో తంబళ్ళ రవికుమార్, కారం నాగేంద్రబాబు, తదితరులు ఉన్నారు.

## మండలానికి 38 మంది నూతన ఉపాధ్యాయులు నియామకం

రాజాపేట, అక్టోబర్ 16 (ప్రభాతవార్త :
రాజాపేట మండలానికి 38 మంది నూతన ఉపాధ్యాయులు నియమితులై బుధవారం విధుల్లో చేరారు. ఇటీవల నిర్వహించిన కౌన్సిలింగ్‌లో ఖాళీగా ఉన్న పూర్తి పోస్టులు దాదాపు భర్తీ అయ్యాయి. మండల విద్యావనరుల కేంద్రంలో నూతన ఉపాధ్యాయులు తమ అంగీకార పత్రాన్ని ఎంఈఓ చందా రమేష్‌కు అందజేసి మాట్లాడుతూ నూతనంగా రాజాపేట మండలంకు వచ్చిన ఉపాధ్యాయులకు స్వాగతం పలికి విద్యాభివృద్ధికి నిరంతరం శ్రమించాలని, ప్రభుత్వ లక్ష్యాలు నెరవేర్చాలని కోరారు. దీంతో మండలంలో 39 ప్రాథమిక ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయ, ప్రధానోపాధ్యాయ పోస్టులు భర్తీ అయ్యాయి. దీంతో మండలంలోని అన్ని పాఠశాలలు ఉపాధ్యాయుల భర్తీతో కళకళలాడుతున్నాయి. ఇటీవల కౌన్సిలింగ్‌లో బదిలీ అయిన 26 మంది ఉపాధ్యాయులు ఈ సందర్భంగా రిలీవ్ అయ్యారని ఎంఈఓ చందా రమేష్ తెలిపారు. పిఆర్‌టియు, టిపియూఎస్ సంఘాల బాధ్యులు నూతన ఉపాధ్యాయులకు స్వాగతం పలికారు.

# ఈ నెలాఖరుకు ప్రతి నియోజకవర్గంలో 4వేలు ఇందిరమ్మ ఇళ్ళు

**-నాసొంత నియోజకవర్గమైన పాలేరుకు ఇంకా అదనంగా ఇళ్ళు ఇస్తా**

**-కులవృత్తులను ప్రోత్సహిస్తున్నాం**

**-రెవెన్యూ,గృహనిర్మాణ,సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**నేలకొండపల్లి, అక్టోబర్ 16 ప్రభాతవార్తః**

ఈ నెల ఆఖరు నాటికి రాష్ట్రం లోని ప్రతి నియోజకవర్గంలో 4వేలు ఇందిరమ్మ ఇళ్ళు మంజూర్ చేస్తామని రాష్ట్ర రెవెన్యూ,గృహనిర్మాణ,సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. నా సొంత నియోజకవర్గమైన పాలేరు నియోజకవర్గంకు నాలుగు వేలు కంటే అదనంగా ఇందిరమ్మ ఇళ్ళు కేటాయిస్తానని ఆయన చెప్పారు. ప్రభుత్వం కులవృత్తులను ప్రోత్సహిస్తోందని ఆయన అన్నారు. బుధవారం నేలకొండపల్లి లోని భక్తరామదాసు ఆడిటోరియం నందు 34 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ చెక్కులు, 61 మంది లబ్ధిదారులకు రూ.17లక్షల 72వేల 500విలువ చేసే సిఎంఆర్ఎఫ్ చెక్కులు, 83 మంది గీతకార్మికులకు కాటమయ్య రక్షక కిట్‌లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పంపిణీ చేసారు. అలాగే, పిఎస్సార్ ట్రస్టు ద్వారా 76 మంది విద్యార్థినులకు సైకిళ్ళను ఆయన పంపిణీ చేసారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఆనాడు మీా అందరి దీవెనలతో రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిందన్నారు. గత పదేళ్ళు రాష్ట్రాన్ని పాలించిన రాజకీయ పార్టీ కాకి గోల పెట్టినా ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం నెరవేరుస్తోందని ఆయన చెప్పారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం క్రింద రూ.10 లక్షలు ఇస్తున్నామని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చేందుకు కృషి చేస్తున్నామని ఆయన అన్నారు. ఆడ బిడ్డలకు ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందని ఆయన అన్నారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రూ.18వేల కోట్లతో రెండు లక్షల రుణమాఫీ చేసామని, ఇంకా రూ.13వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేయాల్సి ఉందన్నారు. ప్రతిపక్ష పార్టీలు ఉనికిని కాపాడుకోవడానికే విమర్శలు చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. పిఎస్సార్ ట్రస్టు నుంచి ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు సైకిళ్ళను ఇస్తున్నామని ఆయన చెప్పారు. విద్యార్థులు మంచిగా చదువుకుని తల్లిదండ్రుల నమ్మకాన్ని నిజం చేయాలని ఆయన చెప్పారు. భవిష్యత్‌లో కూడా మీాఅందరి దీవెనలు ప్రభుత్వానికి అండగా ఉండాలని ఆయన చెప్పారు. అంతకు ముంది వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినులు ప్రదర్శించిన పలు కళారూపాలు అందరిని అలరించాయి. నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు అధ్యక్షతన జరిగిని ఈ సమావేశంలో జిల్లా అడిషనల్ కలక్టర్ డాక్టర్ శ్రీజ, జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ, నేలకొండపల్లి మండల అభివృద్ధి అధికారి యం.యర్రయ్య, మండల తహసీల్దార్ జే.మాణిక్‌రావు, ఆర్ఐలు రవికుమార్, ఆలస్యం మధుసూదనరావు, ఎంఇవో చలపతిరావు, మండల వ్యవసాయ అధికారిణి దేశబోయిన అరుణకుమారి, ఎంపివో శివ, ఏఎంసి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, కాంగ్రేస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, కాంగ్రేస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, యువజన కాంగ్రేస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, జిల్లా, మండల కాంగ్రేస్ నాయకులు మద్దినేని బేబి స్వర్ణకుమారి, నెల్లూరి భద్రయ్య, వంగవేటి నాగేశ్వరరావు, రాయపూడి నవీన్, లక్కం ఏడుకొండలు, మైసా శంకర్, చెరువు స్వర్ణ, రేగూరి వాసవి, రేగూరి హనుమంతరావు, దోసపాటి చంద్రశేఖర్, గుండా బ్రహ్మం, మామిడి వెంకన్న, జెర్రిపోతుల సత్యనారాయణ, వల్లాల రాధాకృష్ణ, ఆరెకట్ల గురవయ్య, షేక్.ఖాజా మియా, మీాసా నాగేశ్వరరావు, బోయిన వేణు, ఈవూరి శ్రీనివాసరెడ్డి, కడియాల నరేష్, వివిధ ప్రభుత్వశాఖల అధికారులు పాల్గొన్నారు.

# రౌడీ టీచర్



**- హోంవర్క్ చేయలేదని విద్యార్థిని చితకబాదిన ఉపాధ్యాయుడు**

**- ఆగ్రహం వ్యక్తంచేసిన తల్లిదండ్రులు.. పోలీసులకు ఫిర్యాదు**

**- టీచర్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు**

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, అక్టోబర్ 16 – ప్రభాతవార్త:**

'సమాజంలో ఉపాధ్యాయ వృత్తికి ఎంతో విలువ ఉంది... కానీ కొంతమంది కీచక ఉపాధ్యాయుల తీరుతో ఆ వృత్తికే కళకం తెస్తున్నారనే వరుస సంఘటనలు బహిర్గతం చేస్తున్నాయి. కేవలం హోం వర్కు చేయలేదని ఓ టీచర్ విద్యార్థిని చితకబాదిన సంఘటన పట్టణంలో చర్చనీయాంశమైంది. కీచక ఉపాధ్యాయుడి ప్రవర్తనను చూసిన వారంతా ముక్కున వేలేసుకుంటున్నారు. అసలు వీడు ఉపాధ్యాయుడా.. రౌడీనా..? పట్టభద్రుడు ఇలా విచక్షణా రహితంగా ప్రవర్తించడం ఏంటి.. చదువుకున్న మూర్ఖుడా అని ప్రజలు ఆరోపిస్తున్నారు. తాను చేసిన దాష్టీకం మొత్తం సీసీ టీవీలో రికార్డు కావడంతో అది చూసిన తల్లిదండ్రులు యాజమాన్యాన్ని నిలదీశారు. యాజమాన్యం తీరును ఎండగట్టారు. ఓ టీచర్ స్టూడెంట్‌ను ఇలా చితకబాదినా కానీ ఎందుకు యాక్షన్ తీసుకోలేదంటూ నిలదీశారు. వెరసీ సదరు టీచర్‌పై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు టీచర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలిలా ఉన్నాయి...



దసరా సెలవుల్లో ఇచ్చిన హోంవర్కు అసంపూర్తిగా ఉండటంతో విద్యార్థికి ఓ ప్రైవేట్ టీచర్ విచక్షణా రహితంగా దాడి చేసి చితక బాదాడు. కొత్తగూడెం పట్టణ పరిధిలోని మానస వికాస్ ప్రైవేట్ పాఠశాలలో గణేష్‌టెంపుల్



ఏరియాకు చెందిన పదేళ్ల బాలుడు చేతన్ ఆరవ తరగతి చదువుతున్నాడు. దసరా సెలవులకు వెళ్లే సమయంలో పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు సతీష్ హోం వర్కు పూర్తి చేయాలని విద్యార్థులకు తెలిపాడు. సెలవుల అనంతరం మంగళవారం విద్యార్థులు పాఠశాలకు తిరిగి రాగా చేతన్ హోంవర్కు అసంపూర్తిగా ఉండటంతో ఉపాధ్యాయుడు సతీష్ కోపంతో విచక్షణా రహితంగా చితకబాదాడు. ఇంటికి వెళ్లిన చేతన్ ఒంటిపై వాతలు చూసిన తల్లిదండ్రులు బుధవారం ఉదయం పాఠశాలకు వెళ్లి యాజమాన్యాన్ని నిలదీశారు. సీసీ ఫుటేజ్ పరిశీలించి అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్పందించిన పోలీసులు ఉపాధ్యాయుడు సతీష్‌ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

# ఖమ్మం మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ బదిలీ



**ఖమ్మం కార్పొరేషన్, అక్టోబర్ 16, ప్రభాతవార్త:**

ఖమ్మం అసిస్టెంట్ కమీషనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న సంపత్‌కుమార్‌ను మధిర కమీషనర్‌గా బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. మధిరలో పనిచేస్తున్న కమీషనర్‌ను అసిస్టెంట్ కమీషనర్‌గా బదిలీ చేయడం జరిగింది.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# ప్రాణాలు పోతున్నా గుంతలు పూడ్చరా...

**ఖమ్మం -వైరా రహదారి మార్గంలో కొణిజర్ల పల్లిపాడు**





**కొణిజర్ల, అక్టోబర్ 16, ప్రభాతవార్త:**

ఖమ్మం జిల్లా వ్యాప్తంగా కురిసిన అత్యధిక గత వర్షాల ప్రభావంతో ఎక్కడిక్కడ ప్రధాన హైవే రహదారులు ద్వంసమై గుంతలు పడడంతో ప్రజలు ప్రయాణం కొనసాగించాలంటే ప్రాణాలు అరిచేతిలో పెట్టుకొని వెళ్లాల్సిన దుస్థితి ఖమ్మం వైరా ప్రధాన రహదారి మధ్యలో ఉన్న తనికెళ్ల కొణిజర్ల, పల్లిపాడు పరిసర గ్రామాలపరిధిలో పూర్తి స్థాయిలో రహదారుల ద్వంసమై ఎక్కడిక్కడ గుంతలు పడి అధ్వానంగా తయారయ్యి నెలలు గడుస్తున్నా సంబంధిత అధికారులు దృష్టి సారించక కనీసం అట్టి గుంతలను పూడ్చి మరమ్మత్తులు కూడా నోచుకొని దుస్థితి ప్రస్తుతం నెలకొంది. ఇదిలా ఉండగా బుధవారం మధ్యాహ్నం 12గంటల సమయంలో ఓ యువ ప్రయాణికుడు కొణిజర్ల పోలీస్ స్టేషన్ సమీప పరిధిలో గల ప్రధాన రహదారిపై బైక్‌పై వస్తూ ఎదురుగా ఉన్న గుంతను తప్పించబోయి కిందపడి తలకు బలమైన గాయమై తీవ్ర రక్తస్రావంతో కోమాలోకి వెళ్లిన దుస్థితి నెలకొంది. సమాచారం అందుకున్న పోలీస్ వారు క్షతగాత్రుని వైద్య చికిత్స నిమిత్తం 108 వాహనంలో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు బాధితుని పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. ఇట్టి క్షతగాత్రుడు తనికెళ్ల గ్రామానికి చెందిన చల్లా శివకుమార్ (30) అని ప్రమాదంపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని స్థానిక కొణిజర్ల ఎస్సై సూరజ్ తెలిపారు. ఇలానే నిత్యం కొణిజర్ల మండలపరిధిలో ప్రధాన రహదారుల్లో నిత్యం వేల సంఖ్యలో ప్రయాణికులు ప్రయాణం కొనసాగిస్తూ ఏదో ఒక చోట గుంతల ప్రభావంతో ప్రమాదానికి గురవుతూనే ఉన్నా అధికార యంత్రాంగం మాత్రం పట్టించుకునేది కరువైనట్లుంది. సురక్షితమైన ప్రయాణ సౌకర్యం కల్పించేలా రోడ్లకు మరమ్మత్తులు చేసి ప్రజలు ప్రాణాలు కాపాడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులే ఐనా కనీసం పట్టించుకోకపోతే ఎలా అని ప్రశ్నిస్తున్న ప్రజలు వెంటనే అధికారులు స్పందించి ఖమ్మం,వైరా ప్రధాన రహదారిపైన కొణిజర్ల మండల పరిధిలో ప్రయాణం కొనసాగించేలా చర్యలు చేపట్టాలని ప్రజలు వేడుకుంటున్నారు.

# రఘునాథపాలెంలో చెక్కుల పంపిణీ

**రఘునాథపాలెం,అక్టోబర్ 16, ప్రభాతవార్త:**



రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశానుసారం బుధవారం కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో దేవరపల్లి మల్లికా కట్టికోళ్ల పద్మ మేకనబోయిన రేణుక,సిరికొండ ఉపేంద్ర, తెల్లబోయిన నీలిమ, అల్లిక పుల్లమ్మ, కాపర్తి శారధ, మిరుదొడ్ల పద్మకు ఒక్కొక్కరికి ఒక లక్ష 116 రూపాయలు చెక్కురూపంగా ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంనకు గ్రామ సెక్రటరీ అనురాధ,సొసైటీ అధ్యక్షులు తాతా రఘురాం, రఘునాథపాలెం గ్రామ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు బోయిన వెంకట నరసయ్య, మాజీ సర్పంచ్ రెంటాల ప్రసాద్, సొసైటీ ఉపాధ్యక్షుడు రామకోటి, గ్రామనాయకులు బాదావత్ నందియా, అల్లిక సీతయ్య, పందుల ఉపేందర్, అల్లిక రామకృష్ణ, బోడ ఉపేందర్, చిక్కుళ్ల రామయ్య, కురి ఐలేశ్వరరావు, కుర్రి ఉపేందర్, బండారు నాగేశ్వరరావు, తమ్మిశెట్టి నాగేశ్వరరావు, ఆడెపు నాగభిక్షం, వెంకన్న పాల్గొనడం జరిగింది.

## మీ సేవ అసోసియేషన్ రాష్ట్ర కమిటీలో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ప్రత్యేక స్థానం




*తల్లాడ, అక్టోబర్ 16, ప్రభాతవార్త*

తెలంగాణ మీ సేవ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా బైరా శంకర్, ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ మోయిన్, ఉపాధ్యక్షులుగా ఎర్రోళ్ళ బాలరాజ్, కామిశెట్టి శ్రీనివాసరావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం హైద్రాబాద్‌లో జరిగిన మీ సేవ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా మీ సేవ నిర్వాహకులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమావేశంలో చర్చించారు. త్వరలో సమస్యల పరిష్కారం కోసం ఈఎస్‌డికు వినతిపత్రం సమర్పించనున్నట్లు కూడా కమిటీ నిర్ణయించింది. కమిటీలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి స్పోక్స్ పర్సన్‌గా జాజం శ్రీనివాసరావు, సలహాదారుడిగా కె. నరేష్‌కుమార్, బెల్లంకొండ రామారావు, నల్లపురెడ్డి వేణుగోపాల్‌రెడ్డిలు ఎన్నికయ్యారు. దాదాపు రాష్ట్ర కమిటిలో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు కార్యవర్గంలో ప్రత్యేకత సంతరించుకుంది. భవిష్యత్తులో మీ సేవ ఆపరేటర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై పరిష్కారానికి ఖమ్మం జిల్లా నుండి నాంది పలకనుందని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి మీ సేవ నిర్వాహకులు ఎండి. బహదూర్, చింతనిప్పు రాంబాబు, లక్ష్మారెడ్డి, రంజాన్ వలీ, ఆయేషా, చిర్రా నాగయ్య, అచ్యుత్, వెంకటేశ్వర్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, మధు శుభాకాంక్షలు తెలిపారు.

### సత్తుపల్లి డిఎంను సన్మానించిన ఎమ్మెల్యే దంపతులు

*సత్తుపల్లి, అక్టోబర్ 16, ప్రభాతవార్త:*



సత్తుపల్లి ఆర్టీసీ డిపోను 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రగతి చక్ర అవార్డులో భాగంగా రాష్ట్ర స్థాయిలో సత్తుపల్లి డిపో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి మొదటి స్థానం దక్కించుకొని రాష్ట్రస్థాయిలో డిపోకు గుర్తింపు తీసుకురావడంతోపాటు ఇంత కష్టపడి డిపోను లాభాల బాటలో నడిపించిన డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి ఈ ఏడాది ఆగస్టు 24వ తేదీన రాష్ట్ర రవాణాశాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్, ఆర్టీసీ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ సజ్జన్నార్ చేతుల మీదుగా రూ .3 లక్షల చెక్కు మరియు కప్‌ను అదుకోవడం జరిగింది. మహిళా ఉద్యోగిణి అయినప్పటికీ కూడా పురుషులతో ధీటుగా క్రింది స్థాయి సిబ్బంది మరియు అ ందరితో ఐఖ్యమత్యంగా ఉంటూ ఆర్టీసీ డిపోను లాభాల బాటలో గత ఏడాది ప్రగతి చక్రఅవార్డులో భాగంగా గత ఏడాది రాష్ట్ర స్థాయిలో స త్తుపల్లి డిపోను ద్వితీయ స్థానంలో నిలబెట్టగా, ఈ ఏడాది రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో డిపో నిలిపి నగదు మరియు కప్‌ను అందుకున్న సత్తుపల్లి డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మిని బుధవారం సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి, దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్‌లు ఆమెను శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. డిపోను ఇంతటి లాభాల బాటలో నడిపి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తెచ్చిన డిఎం రాజ్యలక్ష్మి భవిష్యత్‌లో కూడా ఇదే తరహాలో ముందుకు నడిపించాలని ఎమ్మెల్యే దంపతులు డిఎంను కోరారు.

### పురుగు మందు తాగి యువకుడు మృతి

*సత్తుపల్లి, అక్టోబర్ 16, ప్రభాతవార్త:*



పురుగు మందు తాగి యువకుడు మృతి చెందిన సంఘటన సత్తుపల్లి మండలం, చెరుకుపల్లి పంచాయతీలోని తురకలగూడెంలో బుధవారం చోటు చేసుకుంది. మండల పరిధిలోని చెరుకుపల్లి పంచాయతీ తురకుల గూడెం గ్రామానికి చెందిన పొట్టా పవన్ (25) భార్య పుట్టింటికి వెళ్లి రావడం లేదనే మనస్తాపంతో బుధవారం ఉదయం పొలం పనిలోకి అని వెళ్లి పురుగు మందు తాగడం జరిగింది. కుటుంబీకులు చికిత్స నిమిత్తం తీసుకెళ్తుండగా మర్గ మధ్యలో మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కాగా తండ్రి పొట్టా పోతురాజు ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ హరిప్రసాద్, పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## లాభసాటిగా వరి సాగుపై రైతులకు అవగాహన




*కల్లూరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త*

కల్లూరు మండల పరిధిలోని రావికంపాడు గ్రామంలో ఎస్‌బిఐ సిఎస్‌ఆర్ ఫండ్ సహకారంతో భారతీయ వరి పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో నేరుగా విద్య పద్దతిలో వరి సాగు చేసే రైతులకు అవగాహన కల్పించారు. వరి పరిశోధన సంస్థ కీటక విభాగ సాంకేతిక అధికారి వెంకయ్య సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ రత్నాకర్, మండల వ్యవసాయ అధికారి రూప మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో వాతావరణ మార్పులు అకాల వర్షాలు తరిగిపోతున్న భూగర్భ జలాలు, వర్షాభావ పరిస్థితులు, విద్యుత్ సమస్య, కూలీల కొరత, వ్యవసాయ ఉత్పాదకాల ధరలు బాగా పెరగటం వలన వరి వ్యవసాయ గిట్టుబాటు కాక వ్యవసాయ ఖర్చులు తగ్గించుటకు రైతులకు నేరుగా వరి సాగుపై అవగాహన కల్పించారు. ప్రస్తుతం పంటలను సాగు చేయటానికి లాభ సాటిగా యాంత్రీకరణ చాలా అవసరమని పొలం తయారీ విత్తనం ఎరువులు వేయడం, కలుపు మందులు క్రిమి సంహారక మందులు పిచికారి చేయడం వరి కోత దుబ్బులు కట్టడం నూర్పిడి ఆరబెట్టడం వంటి అనేక పనులకు డ్రోన్స్ అందుబాటులో ఉన్నాయని ఇవి ఉపయోగించుకొని ఖర్చులను తగ్గించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెషనల్ టి. శ్రీకాంత్, డ్రోన్ ఆపరేటర్ సంతోష్‌రెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## సిపిఎం సానుభూతిపరుడు మృతి



*తల్లాడ, అక్టోబర్ 16, ప్రభాతవార్త*

మండల పరిధిలోని నరసరావుపేటకు చెందిన సిపిఎం సానుభూతిపరుడు సుంకర నర్సయ్య (70) అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న సిపిఎం మండల కమిటి సీనియర్ నాయకులు శీలం సత్యనారాయణరెడ్డి నర్సయ్య పార్థీవదేహాన్ని సందర్శించి, ఘనంగా నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, నల్లమోతు మోహన్‌రావు, పులి వెంకట నర్సయ్య, పారసాని వెంకటయ్య, శనక్కాయల మోహన్‌రావు, సుంకర కృష్ణయ్య, సుంకర పెద్ద నర్సింహారావు, శనక్కాయల నరసింహారావు, శీలం వెంకటనర్సయ్య, తోట సత్యనారాయణ, నల్గొండ శ్రీనివాసరావు, దొనకొండ కృష్ణారావు, గోపిశెట్టి నరేష్, సుంకర కృష్ణారావు, గోన పెద్ద వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లో చేరిన నూతన ఉపాధ్యాయులు

*పెనుబల్లి, అక్టోబర్ 16, ప్రభాతవార్త*

డిఎస్సీ 2024 ద్వారా ఎంపికైన పెనుబల్లి మండలానికి కేటాయించబడిన నూతన ఉపాధ్యాయులను విధుల్లో చేర్చుకున్నట్లు ఎంఈఓ సత్యనారాయణ తెలిపారు. మండలానికి నూతనంగా 42 సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు, ఐదుగురు స్కూల్ అసిస్టెంట్, మరియు ఇద్దరు పీఈటీలు వారికి కేటాయించిన పాఠశాలలో చేర్చుకున్నట్లు ఎంఈఓ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి మీరందరూ తమ శక్తివంచన లేకుండా కృషి చేయాలని, ప్రభుత్వ పాఠశాలల యొక్క బలోపే తానికి కృషి చేయాలని, విద్యార్థులంతా కనీస సామర్థ్యాలు సాధించే విధంగా కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం నాగేశ్వరరావు, రమేష్, వివిధ సంఘాల బాధ్యులు వనమా నాగేశ్వరరావు, వివి. రామారావు, వై. శ్రీనివాసరావు, సురేష్‌బాబు, మహేష్, వీరస్వామి, ఎస్‌హెచ్. ప్రసాద్, డి. శ్రీను, బెజవాడ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, నూతనంగా విధుల్లో చేరిన ఉపాధ్యాయుల తల్లిదండ్రులు, మండల విద్యాశాఖ అధికారి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## నూతన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు స్వాగతం



*కల్లూరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త*

డిఎస్సీ 2024 ద్వారా సెలెక్ట్ కాబడి మంగళవారం రాత్రి డిఈఓ ఆఫీస్‌లో ఆర్డర్లు పొంది బుధవారం పాఠశాలలో జాయిన్ అవ్వడానికి వచ్చిన 42 మంది ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు స్వాగతం పలుకుతూ కల్లూరు మండల ఎంఆర్‌సిలో మండల విద్యాశాఖ అధికారిణి చేతుల మీదుగా జాయినింగ్ ఆర్డర్లు ఇప్పించి వారి పాఠశాలలో జాయిన్ అవ్వడానికి పూర్తి సమాచారంతో ఎంప్లాయ్ ఐడి, పాన్ కార్డు, టీచర్ ఐడి, టీఎస్ జెల్ జీల్ఐ, జాయినింగ్ ఫార్మ్స్ అన్ని జిరాక్సులను తీయించి ఒక ఫైల్ వారికి అందజేశారు. గతంలో ఒక రోజు ముందుగానే నియామక పత్రాలు పొందటానికి ఒక రోజు ముందుగానే కౌన్సిలింగ్ కంటే ఒక రోజు ముందుగానే సెలెక్ట్ కాబడిన వంద మంది నియోజకవర్గ పరిధిలోని సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ చేతుల మీదుగా అభినందన సభ ఏర్పాటు చేసి, అప్పుడు కూడా వారికి సర్వీస్ రూల్స్ పై అవగాహన సదస్సు కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటిఎఫ్ మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నూతన ఉపాధ్యాయులకు ఘన స్వాగతం పలికిన పీఆర్‌టియూ



*కల్లూరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త*

పీఆర్‌టీయూ కల్లూరు మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం మండలంలో నూతనంగా ఉపాధ్యాయులుగా విధుల్లో చేరబోతున్న వారికి పిఆర్‌టియూ కల్లూరు మండల శాఖ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి, వారు పాఠశాలలో సమర్పించే అన్ని రకాల ఫారాలను పూర్తి చేసి అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల శాఖ ఆధ్వర్యంలో చిరు కానుక బహుకరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాకాల రమేష్, షేక్ చాంద్ సాహెబ్, రాష్ట్ర బాధ్యులు పఠాన్ రహీం, యండి.మౌలాలి, తుంబూరు సత్యనారాయణరెడ్డి, దారా యేసు రత్నం, జిల్లా బాధ్యులు బోబోలు శ్రీనివాసరావు, నామా కృష్ణమూర్తి, బీరవల్లి శ్రీనివాసరావు, మండల బాధ్యులు షేక్ చిన్నా సాహెబ్, బాణోతు బాలాజీ నాయక్, శ్రీనివాస నాయక్ పాల్గొన్నారు.

### తల్లాడ తహశీల్దార్‌గా వనజ బాధ్యతలు స్వీకరణ

*తల్లాడ, అక్టోబర్ 16, ప్రభాతవార్త*



తల్లాడ తహశీల్దార్‌గా ఏ. వనజ బాధ్యతలు స్వీకరణ ఆమనగంటి వనజ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. తల్లాడ తహశీల్దార్ కార్యాలయంలో రెండు సంవత్సరాల నుండి డిప్యూటి తహశీల్దార్‌గా విధులు నిర్వర్తిస్తున్న వనజ నిన్నటి వరకు తహశీల్దార్‌గా పనిచేసిన వి. రవికుమార్ ఖమ్మంకు అర్బన్‌కు బదిలీ కావడంతో ఇంఛార్జి తహశీల్దార్‌గా ఆమెను నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీచేశారు. ఈ సందర్భంగా సిబ్బంది ఆమెకు అభినందనలు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతం దిశగా ఖాళీల భర్తీ



మధిరరూరల్, అక్టోబర్ 16, ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలల బలోపేతం దిశగా ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయటం జరిగిందని, 9నెలల వ్యవధిలో ఉపాధ్యాయ నియామక ప్రక్రియ పూర్తిచేయటం సంతోషించదగ్గ విషయమని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్.నాగూర్‌వలీ పేర్కొన్నారు. బుధవారం మధిర



మండలంలోని మండల పరిషత్ పాఠశాలల్లో 15మంది, ఉన్నత పాఠశాలల్లో 16మంది ఉపాధ్యాయులు విధుల్లో చేరారు. ఈ సందర్భంగా నూతనంగా విధుల్లో చేరిన ఉపాధ్యాయులకు టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ పూర్తిచేయడంతోపాటు మండలానికొక విద్యాశాఖ అధికారిని ఇన్‌చార్జ్‌గా నియమించటం గొప్ప పరిణామమన్నారు. జీవోనెంబర్ 317 అప్పీల్స్ ను కూడా సత్వరమే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ నాయకులు ఏ.వినోదరావు, ఈ.వీరయ్య, తాళ్లూరి ఆంజనేయులు, రాణి, కళావతి, కాజా సునీత, ఇబ్రహీం, రాజు, ధనిశెట్టి భాస్కర్‌రావు, భీమ్‌శంకర్‌రావు, లాల్‌అహ్మద్, రమేష్, చేదే రాణి, కరుణ, స్వాతి, శిరీష, వాణి, భూలక్ష్మీ, అర్జున్, స్వర్ణం, వెంకటేశ్వరస్వామి పాల్గొన్నారు.

### పీఆర్టీయూ ఆధ్వర్యంలో....

మధిర మండలంలో బుధవారం నూతనంగా విధుల్లో చేరిన ఉపాధ్యాయులకు పీఆర్టీయూ మధిర మండలశాఖ ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రంగారావు, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఆర్.బ్రహ్మారెడ్డి, ఉపాధ్యక్షుడు సీహెచ్‌వీ.రవికుమార్, నాయకులు డి.వెంకటేశ్వరరావు, షేక్.మదార్, టి.కృష్ణారెడ్డి, చిలుకూరి సత్యనారాయణరెడ్డి, పోలే సుధాకర్, పిల్లి నర్సింహారావు, ఎల్.అప్పారావు, డి.శ్యామలరావు, మల్లెల శ్రీనివాస్, చేదే సతీష్, ఎం.నాగేశ్వరరావు, జ్యోతి, ఎస్‌డీ.గుల్జార్, టి.అజయ్‌కుమార్, డి.లింగయ్య, రుద్రపోగు శ్రీను పాల్గొన్నారు.

### సొంత ఖర్చులతో గుంతను పూడ్చిన యువకులు

మధిరరూరల్, అక్టోబర్ 16, ప్రభాతవార్త:





గతనెలలో కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా మండల పరిధిలోని ఇల్లెందులపాడు గ్రామంలోని ఓ వీధిలోకి వెళ్లేందుకు సీసీ రోడ్డు-మెయిన్‌రోడ్డుకు మధ్య పెద్ద గుంత ఏర్పడింది. రెండునెలలుగా ఈ రహదారిలో రాకపోకలు బంద్ అయ్యాయి. ఈ గుంతను పూడ్చాలని మునిసిపల్ అధికారులకు విన్నవించినా ఎటువంటి ఫలితం లేకుండాపోయింది. గ్రామానికి చెందిన గద్దల కృష్ణ, ఎల్లంకి శేఖర్‌లు తమ సొంత ఖర్చులతో మట్టి తోలి గుంతను పూడ్చివేయించారు. గుంతను పూడ్పించిన కృష్ణ, శేఖర్‌లకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## మైనార్టీ పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ



ఖమ్మం రూరల్,అక్టోబర్ 16, ప్రభాతవార్త: రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ ఆదేశాల మేరకు జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు మహ్మద్ ఆశీఫ్ ఆధ్వర్యంలో స్థానిక జలగంనగర్‌లోని మైనారిటీ పాఠశాలలో ఇటీవల వరదల కారణంగా సర్వం కోల్పోయిన 400 మంది విద్యార్థులకు బ్యాగులు, నోట్ పుస్తకాలు బుధవారం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు యశ్వంత్ వర్ధన్, ఆకాశ్‌నాయుడు, అధ్యాపక బృందం, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఏఈగా బాధ్యతలు చేపట్టిన ప్రభాకర్‌రావు

ఖమ్మం రూరల్, అక్టోబర్ 16, ప్రభాతవార్త:



ఖమ్మం రూరల్ మండల పరిధిలోని ఏదులాపురం సబ్ డివిజన్ మద్దులపల్లిలోని కోతులగుట్ట సబ్‌స్టేషన్ ఏఈగా జిల్లా ప్రభాకర్‌రావు బుధవారం బాధ్యతలు చేపట్టారు. బదిలీల్లో భాగంగా టౌన్ 5 నుంచి వచ్చారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న క్రాంతి సింహా ఖమ్మం 1టౌన్‌కు బదిలీ అయ్యారు. నూతన బాధ్యతలు స్వీకరణ కార్యక్రమంలో అక్కడ ఏడీ నాగార్జున హాజరయ్యి ప్రభాకర్‌రావును కూర్చోబెట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతోపాటు అక్కడి సిబ్బంది ఇక్కడ ఫోర్‌మెన్ కోటేశ్వరరావు, సబ్‌స్టేషన్ లైన్‌మెన్లు పూర్ణ, కనగాల కృష్ణ, సిబ్బంది నూతన ఏఈకి శుభాకాంక్షలు, పాత ఏఈకి వీడ్కోలు తెలిపారు.

### శరవేగంగా కాలువకట్ట మరమ్మతు పనులు



కూసుమంచి, అక్టోబర్ 16 (ప్రభాతవార్త) : ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా పాలేరు రిజర్వాయర్‌కు ఊహించని వరద వచ్చిన మాట విధితమే. ఆ కారణంగా పాలేరు మినీ హైడల్ విద్యుత్ తయారీ కేంద్రం వద్ద కాలువ కట్ట తెగింది. కట్ట మరమ్మతు పనులు శరవేగంగా పూర్తి చేస్తున్నట్లు ఎస్ఈ మంగళంపూడి వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం కాలువ కట్ట మరమ్మతు పనులు ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాలువ కట్ట పనులు విరామం లేకుండా నిర్వహిస్తున్నామన్నారు. అదనపు యంత్రాలు సమకూర్చుకుని యుద్ధప్రాతిపదికన పూర్తిచేస్తున్నామన్నారు.

### నాగార్జునసాగర్ డ్యాం ఎనిమిది గేట్ల ఎత్తివేత

నాగార్జునసాగర్ ప్రభాతవార్త



నాగార్జునసాగర్ జలాశయంకు ఎగువ నుండి నీటి ప్రవాహం పెరుగుతుండడంతో బుధవారం సాయంత్రం ఎనిమిది క్రస్ట్ గేట్లను ఐదు అడుగుల ఎత్తు ఎత్తి 64800 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. నాగార్జునసాగర్ జలాశయం పూర్తి నీటిమట్టం 590 అడుగులు ప్రస్తుత నీటిమట్టం 590 అడుగులు ఉంది. నాగార్జునసాగర్ జలాశయం నుండి కుడి కాలువ ద్వారా 6253 క్యూసెక్కులు ఎడమ కాలువ ద్వారా 6002 క్యూసెక్కులు ప్రధాన విద్యుత్ కేంద్రం ద్వారా 29907 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1800 క్యూసెక్కుల నీటి విడుదల జరుగుతుంది. నాగార్జునసాగర్ జలాశయంకు ఎగువన ఉన్న శ్రీశైలం జలాశయం నుండి 1,08, క్యూసెక్కుల నీరు వస్తుంది.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## కొనుగోలుకేంద్రాల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి



కూసుమంచి, అక్టోబర్ 16 (ప్రభాతవార్త) : తెలంగాణ ప్రభుత్వం ఆదేశాలు పాటిస్తూ వర్షాకాలం సీజన్ వరిధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ మండలవ్యాప్తంగా పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం కూసుమంచి మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఐకేపీ, అగ్రికల్చర్, పీఏసీఎస్ అధికారుల సమన్వయ సమావేశంలో ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండలపరిధిలో మొత్తం 12 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించనున్నట్లు తెలిపారు. ఈ కేంద్రాల నిర్వహణ బాధ్యతను ఐకేపీ సిబ్బందికి 5, పీఏసీఎస్ 4, డీసీఎంఎస్ 3 అప్పగించడం జరిగిందన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతులతో సమన్వయం చేసుకుంటూ బాధ్యతగా నిర్వహించాలన్నారు. ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టంగా ఏర్పాట్లు చేసుకోవాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీవోతో పాటు డీటీ కరుణశ్రీ, ఎంపీవో రాంచంద్రరావు,ఏవో రామడుగు వాణి, ఏపీఎం సత్యవర్ధన్‌రాజు,ఏఈవోలు, పంచాయతీ కార్యదర్శులు, పీఏసీఎస్ సీఈవోలు, ఐకేపీ సీసీలు తదితరులు పాల్గొన్నారు.

### వ్యవసాయశాఖ కార్యాలయం వద్ద రైతుల నిరీక్షణ అందుబాటులో లేని సిబ్బంది.. పీఎంకేఎస్ నిధుల జమపై గందరగోళం



కూసుమంచి, అక్టోబర్ 16 (ప్రభాతవార్త) : కూసుమంచి మండల వ్యవసాయశాఖ అధికారుల నిర్లక్ష్యంతో తాము కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తుందని, తాము ఉదయం 9గంటలనుంచి అధికారుల కోసం ఎదురుచూస్తున్నామని మధ్యాహ్నం 12 అయినా కార్యాలయానికి ఎవరూ రాలేదని మండల వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే..కూసుమంచి మండలం పెరికసింగారం, గోపాలరావు ఎట గ్రామాలకు చెందిన రైతులు తమకు పీఎంకేఎస్ నిధులు రావడంలేదని తమ క్లస్టర్ పరిధి ఏఈవోలకు మొరపెట్టుకున్నా వారు పట్టించుకోలేదని, మండలకేంద్రంలో నైనా తమకు పరిష్కారం దొరుకుతుందేమోనని ఇక్కడకు వస్తే గంటల తరబడి ఎదురుచూస్తున్నా సిబ్బంది కనీసం కార్యాలయం తాళం కూడా తీయలేదని వారు వాపోయారు. తమకు మూడు సంవత్సరాల వరకు నిధులు జమ అయ్యాయని, ఇప్పుడు రావడంలేదని తమ సమస్య చెప్పుకుందామని మండలకేంద్రానికి వస్తే ఇక్కడ పట్టించుకునే నాథుడే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మండల వ్యవసాయశాఖ అధికారులు రైతుల సమస్యలు పరిష్కరించేందుకు కార్యాలయంలో అందుబాటులో ఉండాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు నిరుపేదలను ఎంపిక చేయాలి

**గ్రామాల్లో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనుల ప్రతిపాదనలు అందించాలి**

**ఫ్యామిలి డిజిటల్‌కార్డు ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు**

**ప్రతి రైతుకు 2లక్షల రుణమాఫీ తప్పనిసరిగా పూర్తి చేస్తాం**

**జనవరి నుంచి రేషన్ ద్వారా సన్నబియ్యం సరఫరా**

**ఖమ్మం రూరల్ మండలంలో ఉన్న సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్షించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**ఖమ్మం బ్యూరో, అక్టోబర్ 16, ప్రభాతవార్త:**
ప్రజా ప్రభుత్వంలో మంజూరు చేసే ఇందిరమ్మ ఇండ్ల అర్హులకు నిరుపేదలను మాత్రమే ఎంపిక చేయాలని ఒక అనర్హుడిని ఎంపిక చేసిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం కూసుమంచిలోని తన క్యాంప్ కార్యాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజతో కలిసి ఖమ్మం రూరల్ మండలంలో ఉన్న సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సి న చర్యలు అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ఖమ్మం రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న సమస్యలను ఆయా గ్రామ ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులు మంత్రి దృష్టికి తీసుకొని రాగా, మంత్రి అధికారులతో వెంటనే పనులు పూర్తి అయ్యేలా సూచనలు ఇస్తూ సంబంధిత పనులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు పూర్తవుతున్న నేపథ్యంలో నెలాఖరు నాటికి గ్రామాల వారీగా మంజూరు చేయాల్సి న ఇండ్ల జాబితా వస్తుందని మొదటి దశలో నిరుపేదలను పార్టీలకతీతంగా ఎంపిక చేయాలని సూచించారు. అనర్హులకు ఎవరికైనా ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనట్లు తెలిస్తే ఆ ఇంటిని రద్దు చేయడంతో పాటు సంబంధిత అధికారులను సస్పెండ్ చేస్తామని అన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే పైలట్‌ప్రాజెక్టు పూర్తయిందని నాలుగు ఐదు రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఫ్యామిలీ డిజిటల్ కార్డు ఇచ్చేందుకు మార్గదర్శకాలు విడుదల చేస్తామని, ఫ్యామిలీ డిజిటల్ కార్డు ద్వారా రేషన్, పెన్షన్, ఇందిరమ్మ ఇండ్లు, ఆరోగ్యశ్రీ మొదలగు అన్ని సంక్షేమ పథకాలకు ఉపయోగపడుతుందని అన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు ద్వారా రాష్ట్రంలో ఎక్కడైనా ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందవచ్చన్నారు. జనవరి ఒకటి నుంచి రేషన్ కార్డుల ద్వారా ప్రభుత్వం సన్నబియ్యం సరఫరా చేస్తుందని మంత్రి తెలిపారు. రైతు రుణమాఫీ పెండింగ్ ఉన్న 13వేలకోట్లు విడుదల చేయడం జరుగుతుందని, ఏ రైతుకు కూడా రుణమాఫీ ఎగ్గొట్టాలనే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని మంత్రి తెలిపారు. రైతు రుణమాఫీకి సంబంధించి షెడ్యూల్ విడుదల చేస్తామని, ఆ షెడ్యూల్ ప్రకారం 2లక్షల పైగా రుణాలు ఉన్న వారు పైనున్న రుణాలు చెల్లిస్తే 2లక్షల వరకు ప్రభుత్వం విడుదల చేస్తుందని అన్నారు. సన్న ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అందిస్తామని అన్నారు. బయటి ప్రాంతాల నుంచి సన్నవడ్లు మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా చూసుకోవాలని మంత్రి సూచించారు. ప్రతి వారం మండలంలోని గ్రామాలను ఎంపిడిఓ, తహశీల్దార్లు తప్పనిసరిగా పరిశీలించాలని ప్రజలకు ఉన్న సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి సూచించారు. ఖమ్మం రూరల్ మండలంలో ప్రజల అవసరాల మేరకు అంగన్‌వాడీ కేంద్రాల ఏర్పాటుకు స్థలం గుర్తించాలని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా త్రాగునీటి సరఫరా చేసే అవకాశం ఉన్న చోట నీరు సరఫరా చేయాలని లేని పక్షంలో స్థానికంగా ఉన్న వనరులను సమకూర్చుకొని యుద్ధ ప్రాతిపదికన నీరు సరఫరా చేసే విధంగా పనులు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలని, తర్వాత డ్రైయిన్ల నిర్మాణం మంజూరు చేయడం జరుగుతుందన్నారు. గ్రామాల పర్యటన సందర్భంగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ప్రభుత్వం నుంచి దశల వారీగా మంజూరు జరిగేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. దూరదృష్టితో అన్ని వర్గాల వారికి ఉపయోగపడే విధంగా స్మశాన వాటికలు ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో మంజూరు చేసిన పనులు త్వరగా గ్రౌండ్ చేయాలని, గ్రామ అవసరాలను పరిశీలించి మరోసారి చేయడం జరుగుతుందని అభివృద్ధి పనులు పూర్తయితే వాటికి బిల్లును సైతం త్వరగా అందేలా చూస్తానని మంత్రి తెలిపారు. ముత్తగూడెం విద్యార్థుల సౌకర్యార్థం ఆర్‌టిసి బస్ సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పల్లెగూడెం నుండి ఎంవి పాలెంకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని పడిపోయిన విద్యుత్ పోల్‌లను వెంటనే తొలగించాలని వేలాడుతున్న విద్యుత్ వైర్లను సరిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఖమ్మం ఆర్డీఓ గణేష్, పిఆర్ ఇఇ వెంకటరెడ్డి, మండల విద్యాధికారి శ్రీనివాసరావు, తహశీల్దార్ సురేష్, వివిధ గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ అంగన్‌వాడీ కేంద్రాల్లో మునగ, కరివేపాకు, ఉసిరి మొక్కలు నాటాలి

**- అంగన్‌వాడీ కేంద్రాల్లో కనీస వసతులు కల్పించాలి**

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 16 – ప్రభాతవార్త:**
జిల్లాలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో మునగ, కరివేపాకు, ఉసిరి, చింత, వెలగ మొక్కలు తప్పనిసరిగా నాటాలని, వాటిని వినియోగించడం ద్వారా విటమిన్ ఏ,సీ,డీ, క్యాల్షియం పుష్కలంగా వస్తాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బుధవారం ఐడీవోసీ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా మహిళా శిశు దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ చేపడుతున్న ఐసీడీఎస్ యాక్టివిటీస్, చైల్డ్ ప్రొటెక్షన్, అడాప్షన్, చైల్డ్ హెల్ప్ లైన్‌పై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. లోప పోషణకు గురైన పిల్లలను సాధారణ స్థితికి తీసుకొచ్చేలా చర్యలు చేపట్టాలని, ప్రతీ అంగన్‌వాడీ కేంద్రంలో తాగునీటి వసతి, విద్యుత్, మరుగుదొడ్లు మొదలైన కనీస వసతులు కల్పించాలని అన్నారు. అదే విధంగా జిల్లాలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో మునగ, కరివేపాకు, ఉసిరి, చింత, వెలగ మొక్కలు తప్పనిసరిగా నాటాలని అన్నారు. ఈ మొక్కలు నాటి వినియోగించడం ద్వారా విటమిన్ ఏ,సీ,డీ, క్యాల్షియం పుష్కలంగా వస్తాయని, దీని ద్వారా పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటారని అన్నారు. జిల్లాలో అద్దె భవనాల్లో కొనసాగుతున్న అంగన్‌వాడీ కేంద్రాల వివరాలు, స్థలం వివరాలు అందజేయాలని సీడీపీవోలను ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాలు, ఐసీడీఎస్ కార్యాలయంల నిర్మాణంకు త్వరలోనే స్థలం కేటాయిస్తామన్నారు. జిల్లాలో బాల కార్మికుల నిర్మూలన, బాలల బిక్షాటన, బాల్య వివాహాల నిర్మూలన కోసం డీసీపీయూ సమన్వయంగా పనిచేసి జిల్లాను బాలల స్నేహపూరిత జిల్లాగా మార్చాలని అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా సంక్షేమాధికారి స్వర్ణలత లెనీనా, ప్రాజెక్టు సీడీపీవోలు, సీడబ్ల్యూసీ మెంబర్లు, డీసీపీయూ యూనిట్, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 సిబ్బంది పాల్గొన్నారు.





## రోడ్డెక్కిన రెవెన్యూ

**తహశీల్దార్‌పై వేధింపుల ఆరోపణలు**

**గుట్టుచప్పుడు కాకుండా ఆర్‌డిఓ విచారణ**

**కొన్నిరోజులు శెలవుపై పంపారట**

**పనిచేయమన్నపాపానికే ఇదంతా అంటున్న రాజు**

**ఈగందరగోళంతో అవస్థలు పడుతున్న ప్రజలు**

సత్తుపల్లి-ప్రభాతవార్త



ఒపక్కన పోలీస్ శాఖలో వేధింపులు–ఆత్మహత్యల దుష్టాంతాలు మనందర్నీ కొద్దిరోజులుగా కలవరపెడుతుండగా., మరోవైపు వేంసూరు తహశీల్దార్ కార్యాలయం ఇలాంటి ఆరోపణలతోనే కుతకుతలాడి పోతున్నట్లు అత్యంత విశ్వసనీయ సమాచారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తహశీల్దార్ ఎంఎ రాజు వర్సెస్ మినిస్ట్రీరియల్ సిబ్బందిగా వ్యవహారం చాలాదూరమే వెళ్ళిందట. ఈ కార్యాలయ ఉద్యోగులతోనే కాకుండా ఆయన గ్రామపంచాయతీ కార్యదర్శులతోనూ లడాయి పెట్టుకున్నట్లు చెబుతున్నారు. చాలారోజులుగా ఇది లోలోపలే కాగికాగి ఇప్పుడు పెను ఆవిరై బయటికి చిమ్మిందట. అసలేం జరిగిందా అని ఆరాతీస్తే అనేక ఆసక్తికర అవాంఛనీయ విషయాలు తెలుస్తున్నాయి. బాధిత ఉద్యోగులుగా చెప్పబడుతున్న వారివైపునుంచి ముందు వారి వాదన చూద్దాం. తెల్లారకముందే తహశీల్దార్ హోదాలో ఆ పెద్దసార్ తమను మీటింగ్ ఉందటూ పిలిపించి, పనీపాటా లేకున్నా మధ్యాహ్నం మూడింటిదాకా కూర్చోబెట్టి తన శాడిజాన్ని ప్రదర్శిస్తారనేది ప్రధాన ఆరోపణ కాగా, ఇందులో మహిళా ఉద్యోగుల పట్ల ఉండాల్సి న సభ్యత కూడా లోపించిందంటున్నారు. ఏదేని సందర్భాన్ని సాకుగా మలుచుకుని వారితో కరచాలనం చేసేందుకు గతి తప్పి వ్యవహరిస్తారని, సాయంత్రం 5 గంటలు దాటాక కూడా ఫీల్డ్ విజిట్లంటూ అనవసర కార్యక్రమాలు పురమాయించి తృప్తి పడుతుంటారని కొందరు సిబ్బందే ప్రభాతవార్త వద్ద వ్యాఖ్యానించారు. ఇదిలా ఉంటే తన శాఖతో సంబంధంలేని గ్రామ పంచాయతీ కార్యదర్శులను కూడా తన కంట్రోల్లో పెట్టుకోవాలని చూసి ఓ నాడు ఎంపిడిఓ ముందరే ఓ మహిళా కార్యదర్శి పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే, ఆమె తన భర్తతో పాటు వచ్చి తగిన బుద్ధి చెప్పినట్లు సమాచారం. అసలీయన కార్యాలయంలోనే అందుబాటులో ఉండనందున, సకాలంలో రిజిస్ట్రేషన్లు ఆగిపోతున్నాయని చాలామంది రైతులే ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో కల్లూరు ఆర్‌డిఓ కూడా రహస్య విచారణ చేసి పై అధికారులకు నివేదించినట్లు తెలిసింది. కొన్నాళ్ళు శెలవుపై వెళ్ళిన తహశీల్దార్ తిరిగి ఈ మధ్యనే విధుల్లో జాయినయ్యారు. దీనిపై మరింత లోతైన సమాచారాన్ని రేపటినుంచీ అందించడ ం జరుగుతుంది.

**తహశీల్దార్ వివరణ :**

దీనిపై తహశీల్దార్ ఎంఎ రాజు ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఇదంతా అవాస్తవమని, వేధింపులనడం నిజంకాదని ఖండించారు. సిబ్బందిని పనిచేయమని మాత్రమే తాను పై అధికారిగా చెప్పడమే పాపమా అని ప్రశ్నించారు. తాను ఈ విషయంలో ఎలాంటి విచారణకైనా సిద్ధమని ఆయన పేర్కొన్నారు.

## 19న దిశా కమిటీ సమావేశం: కలెక్టర్

**కొత్తగూడెం, అక్టోబర్ 16 – ప్రభాతవార్త:**
ఈ నెల 19వ తేదీన మధ్యాహ్నం మూడు గంటలకు ఐటీడీవోసీ కార్యాలయంలో దిశా కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి కో ఛైర్మన్, ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి, జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, దిశా కమిటీ సభ్యులు హాజరుకానున్నారని, జిల్లాలోని అధికారులు తమ శాఖల వారీగా జరుగుతున్న పనులపై నివేదికలతో హాజరుకావాలని సూచించారు.

## మొండికుంటను మండలంగా ఏర్పాటుచేయాలని మంత్రి పొంగులేటికి వినతి

**అశ్వాపురం,అక్టోబర్16,ప్రభాతవార్త.**
మొండికుంటను మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని రాష్ట్ర రెవెన్యూ,గృహనిర్మాణ,పౌరసమాచార శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి అఖిలపక్షం ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి వినతిపత్రం అందజేశారు.పినపాక నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి తిరుగు ప్రయాణంలో ఆయనకు మొండికుంటలో వినతిపత్రం అందజేశారు.

సానుకూలంగా స్పం దించిన మంత్రి ప్రజల సౌలభ్య పాలనకోసం ఎక్కడా రాజీ పడబోమని స్పష్టం చేశారు. వినతిపత్రం అందజేసినవారిలో అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.